కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 15, జులై 2026 16 పేజీలు



2లో

గ్రామాల అభివృద్ధిలో డీఆర్డీఏదే కీలకపాత్ర



సింగరేణి దోపిడీలో ఇద్దరూ ఒకటే..!

కేసీఆర్, రేవంత్‌కు తేడా లేదు



గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థను గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఆదాయ వనరుగా మాత్రమే చూసాయని, సంస్థ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రామగుండం రీజియన్‌లోని గోదావరిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును మంగళవారం సందర్శించిన ఆయన, కార్మికులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్న అనంతరం జరిగిన సభలో మాట్లాడారు.సింగరేణి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిలో ఎలాంటి తేడా కనిపించలేదని ఆయన అన్నారు. "సింగరేణిని ముంచడంలో కేసీఆర్, రేవంత్‌కు తేడా లేదు. ఇద్దరూ సంస్థను రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నారు" అని విమర్శించారు.

సంస్థపై ప్రేముంటే రూ.58 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

తాడిచర్ల కోల్‌బ్లాక్ 40 వేల మంది కార్మికుల భవిష్యత్తుకు భరోసా


సింగరేణిని బంగారు బాతులా వాడుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

లాభాల సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శ

గోదావరిఖని ఓసీపీలో కార్మికులతో కేంద్ర మంత్రి ముఖాముఖి

సింగరేణి విస్తరణకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తామని హామీ

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



2లో



2లో

లెక్కతేలని లక్షల కొద్దీ నల్లధనం బట్టబయలు

గృహ సోదాల్లో ఏకంగా రూ. 32.31 లక్షల నల్లధనం సీజ్

చనిపోయిన వారి స్మశానాల నిధులకూ లంచాల బేరమా?..

ఏఈ అక్రమాల బండారం బట్టబయలు

ఇల్లు కదిలిస్తే... నోట్ల కట్టలే..!

రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పెద్దపల్లి మున్సిపల్ ఏఈ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న లంచాల పర్వానికి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని తెనుగువాడ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి, అలాగే కూనారం రోడ్డు స్మశాన వాటిక పనుల ప్యాకేజీ9 కింద చేపట్టిన రూ. 12,28,748 కాంట్రాక్ట్ పనుల ఫైనల్ బిల్లును ప్రాసెస్ చేసేందుకు సదరు అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) కల్లెపల్లి సతీష్ కుమార్ రూ. 2 లక్షల లంచం డిమాండ్ చేశారు. నిధుల మంజూరు కోసం ఫైలును ఉన్నతాధికారులకు ఫార్వార్డ్ చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని కాంట్రాక్టరును పట్టుబట్టడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు.

గడ్చిరోలి దండకారణ్యంలో మావోయిస్టుల బ్యానర్లు, కరపత్రాలు కలకలం..

రంగంలోకి దిగిన భద్రతా బలగాలు..

చత్తీస్‌ఘడ్, తెలంగాణలో అలర్ట్



2లో

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ప్రజాస్వామ్య రాజ్యాధికారం ముందు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న మావోయిస్టుల పంతాన్ని దేశంలోని కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు రెండు సంవత్సరాల పాటు ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని భౌతికంగా అనేక విధాలుగా నిర్వీర్యం చేసి 2026 మార్చి 31తో మావోయిస్టు రహిత భారత్ అని ప్రకటించినప్పటికి, 3 నెలల వ్యవధిలోనే మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ అశోక్ పేరిట మైనింగ్ ప్రాజెక్ట్ లను అడ్డుకోవాలంటూ బ్యానర్లు, కరపత్రాల ద్వారా మంగళవారం రాత్రి గడ్చిరౌలి జిల్లా ఏటపల్లి తాలుకా, జువేలి, పిప్లి, బుర్గితో పాటు పలు గ్రామాలలో కరపత్రాలు, బ్యానర్లు దర్శనం ఇవ్వడం ఒక్కసారిగా కలకలం రేపింది.

సింగరేణి దోపిడీలో ఇద్దరూ ఒకటే..!

కేసీఆర్, రేవంత్‌కు తేడా లేదు

సంస్థపై ప్రేముంటే రూ.58 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

తాడిచర్ల కోల్‌బ్లాక్ 40 వేల మంది కార్మికుల భవిష్యత్తుకు భరోసా

సింగరేణిని బంగారు బాతులా వాడుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

లాభాల సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శ

గోదావరిఖని ఓసీపీలో కార్మికులతో కేంద్ర మంత్రి ముఖాముఖి

సింగరేణి విస్తరణకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తామని హామీ

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థను గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఆదాయ వనరుగా మాత్రమే చూసాయని, సంస్థ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రామగుండం రీజియన్‌లోని గోదావరిఖని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును మంగళవారం సందర్శించిన ఆయన, కార్మికులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్న అనంతరం జరిగిన సభలో మాట్లాడారు.సింగరేణి విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఖరిలో ఎలాంటి తేడా కనిపించలేదని ఆయన అన్నారు. "సింగరేణిని ముంచడంలో కేసీఆర్, రేవంత్‌కు తేడా లేదు. ఇద్దరూ సంస్థను రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నారు" అని విమర్శించారు. దక్షిణ భారతదేశంలో ఏకైక ప్రభుత్వ బొగ్గు సంస్థగా ఉన్న సింగరేణిని బలోపేతం చేయాల్సింది పోయి, ఆదాయ వనరుగా మార్చేశారని ఆరోపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆవినీతి కొత్త రూపు దాల్చిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రజల సంపదను కాపాడాల్సిన పాలకులే దోపిడీకి పాల్పడుతున్నారని, ఎమ్మెల్యేల నుంచి మంత్రుల వరకు అవినీతి వ్యవస్థీకృతమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలోనూ అదే పరిస్థితి కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.సింగరేణిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముందుగా సంస్థకు ఆచెల్లించాల్సిన రూ.58 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. ఆ నిధులు అందితే సంస్థ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటమే కాకుండా కార్మికుల సంక్షేమానికి మరింత ఉపయోగపడతాయని చెప్పారు.తాడిచర్ల కోల్‌బ్లాక్‌ను సింగరేణి భవిష్యత్తును మార్చే ప్రాజెక్టుగా అభివర్ణించిన కిషన్‌రెడ్డి, అక్కడ 434 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ బ్లాక్ అందుబాటులోకి వస్తే సంస్థలో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది కార్మికులకు దీర్ఘకాలిక ఉపాధి భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. నైని, తాడిచర్ల బ్లాకులు రాబోయే తరాలకు సింగరేణిని నిలబెట్టే ఆస్తులని అన్నారు.ఒకప్పుడు దేశంలో అత్యధిక లాభాలు ఆర్జించిన ప్రభుత్వ రంగ సంస్థల్లో సింగరేణి ఒకటిగా నిలిచిందని, ప్రస్తుతం ఉద్యోగుల వేతనాల కోసం కూడా అప్పులు తీసుకునే పరిస్థితి రావడం బాధాకరమని కేంద్ర మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు కేంద్రం అవసరమైన సహకారం అందిస్తుందని, బొగ్గు ఉత్పత్తి పెంపుతో పాటు కొత్త బ్లాకుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ వెంకటేశ్‌నేత, పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





ఇల్లు కదిలిస్తే... నోట్ల కట్టలే..!

రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పెద్దపల్లి మున్సిపల్ ఏఈ

లెక్కతేలని లక్షల కొద్దీ నల్లధనం బట్టబయలు

గృహ సోదాల్లో ఏకంగా రూ. 32.31 లక్షల నల్లధనం సీజ్

చనిపోయిన వారి స్మశానాల నిధులకూ లంచాల బేరమా?..

ఏఈ అక్రమాల బండారం బట్టబయలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న లంచాల పర్వానికి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని తెనుగువాడ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి, అలాగే కూనారం రోడ్డు స్మశాన వాటిక పనుల ప్యాకేజీ 9 కింద చేపట్టిన రూ. 12,28,748 కాంట్రాక్ట్ పనుల ఫైనల్ బిల్లును ప్రాసెస్ చేసేందుకు సదరు అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) కల్లెపల్లి సతీష్ కుమార్ రూ. 2 లక్షల లంచం డిమాండ్ చేశారు. నిధుల మంజూరు కోసం ఫైలును ఉన్నతాధికారులకు ఫార్వార్డ్ చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని కాంట్రాక్టరును పట్టుబట్టడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో మంగళవారం కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ గట్ల మహేందర్ రెడ్డి యూనిట్ అధికారులు అత్యంత వ్యూహాత్మకంగా ఏఈ నివాసంపై మెరుపు దాడి చేసి, లంచం సొమ్ము తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఏసీబీ డీఎస్పీగా గట్ల మహేందర్ రెడ్డి ఛార్జ్ తీసుకున్న మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించేలా ఈ దాడులు చేపట్టారు. అవినీతి అధికారి నుంచి లంచం తీసుకున్న రూ. 2,00,000 నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ఏసీబీ వేట అక్కడితో ఆగలేదు. సదరు అధికారి ఇంట్లో ఏసీబీ బృందాలు జరిపిన ఆకస్మిక గృహ సోదాలలో ఊహించని విధంగా భారీగా అక్రమ నగదు బయటపడింది. ఎలాంటి లెక్కపత్రాలు లేని రూ. 32,31,900 అదనపు నగదును అధికారులు గుర్తించి సీజ్ చేశారు. తన అధికారిక పదవిని దుర్వినియోగం చేస్తూ అక్రమార్జనకు పాల్పడిన నిందితుడిని అధికారులు కస్టడీలోకి తీసుకు న్నారు. ఆయనను అరెస్ట్ చేసి కరీంనగర్ లోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులతో ఒక్కసారిగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న లంచగొండి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



గడ్చిరోలి దండకారణ్యంలో మావోయిస్టుల బ్యానర్లు, కరపత్రాలు కలకలం....

రంగంలోకి దిగిన భద్రతా బలగాలు..

చత్తీస్‌ఘడ్, తెలంగాణలో అలర్ట్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: ప్రజాస్వామ్య రాజ్యాధికారం ముందు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న మావోయిస్టుల పంతాన్ని దేశంలోని కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు రెండు సంవత్సరాల పాటు ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని భౌతికంగా అనేక విధాలుగా నిర్వీర్యం చేసి 2026 మార్చి 31తో మావోయిస్టు రహిత భారత్ అని ప్రకటించినప్పటికి, 3 నెలల వ్యవధిలోనే మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ అశోక్ పేరిట మైనింగ్ ప్రాజెక్ట్ లను అడ్డుకోవాలంటూ బ్యానర్లు, కరపత్రాల ద్వారా మంగళవారం రాత్రి గడ్చిరౌలి జిల్లా ఏటపల్లి తాలుకా, జువేలి, పిప్లి, బుర్గితో పాటు పలు గ్రామాలలో కరపత్రాలు, బ్యానర్లు దర్శనం ఇవ్వడం ఒక్కసారిగా కలకలం రేపింది. ఈ సంవత్సరం మార్చి 31తో ఆపరేషన్ ఖగార్ - 2 పేరుతో గడువు ముగిసినప్పటికి దేశంలోని పలు రాష్ట్రాల పరిధీలో చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలలోని దండకారణ్యంలో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇక భారత్ లో మావోయిస్టు రహిత దేశంగా మారిందనుకుంటున్న తరుణంలో దండకారణ్యంలోని పరిసర ఆదివాస గూడెలంలలో బ్యానర్లు, కరపత్రాలు దర్శనం ఇవ్వడం మావోయిస్టు మూలాలు ఇంకా సజీవంగానే ఉన్నట్లు భావిస్తున్నారు. ఇప్పటికి గడిచిన 3 నెలలలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా దండకారణ్యంలోని ప్రాంతంలో పోలీస్ భద్రతా బలగాలు ఇప్పటికే పలు డప్పులు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు వెల్లడించాయి. ఈ తరుణంలో మావోయిస్టు పార్టీ పూర్తిగా అంతర్ధానం అయిపోయిందని భావించిన సమయంలో అశోక్ పేరిట లేఖలు, బ్యానర్లు, కరపత్రాలు దర్శనం ఇవ్వడం మళ్ళీ కథ మొదటికి వచ్చిన్నట్లుగా మేధావి వర్గాలు భావిస్తున్నాయి. కరపత్రాలలో ఆ ప్రాంతంలో కొత్తగా ప్రారంభించున్న మైనింగ్, ఇనుప ఖనిజాలను తీసుకేళ్ళేందుకు బహుళ జాతి కంపెనీలు రంగంలోని దిగినట్లు, వాటిని అడ్డుకునేందుకు ఆ ప్రాంత ప్రజానీకం వారికి వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలని అశోక్ పేరునా వెలువడిన లేఖలో పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ గనులు, దీనికి తోడు కొత్తగా ఇనుప ఖనిజాలను వెలికితీసే ప్రాజెక్టులు నిలిపివేయాలని అశోక్ కరపత్రాలలో డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు, మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు కంపెనీల చర్యలను వ్యతిరేకించాలని కరపత్రంలో పేర్కొన్నారు. మావోయిస్టుల పేరిట వెలిసిన ఈ లేఖల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి నది తీరం అవతలి వైపు గడ్చిరోలి జిల్లా చీర్లవంచ ఉండడంతో చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో కేంద్ర పోలీస్ బలగాలు మంగళవారం ఉదయం నుండి కూంబింగ్ ముమ్మరం చేశాయి. తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా పోలీస్ యంత్రాంగాన్ని ఒక్కసారిగా అలర్ట్ చేశారు. ఇదిలా ఉండగా దండకారణ్యంలో 50 సంవత్సరాల పైబడి అనేక రాష్ట్రాల పరిధీలో ఉన్న ముఖ్య క్యాడర్ అనేక మంది చనిపోగా వేల సంఖ్యలో ప్రభుత్వాలకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్నారు. నాయకులంతా జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తుండగా గడ్చిరోలి దండకారణ్యంలో మైనింగ్, ఇనుప ఖనిజాల కంపెనీల తవ్వకాన్ని అడ్డుకోవాలని అశోక్ పేరిట పిలుపునివ్వడం, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలను మరోమారు ఆలోచనలలోకి పడేసింది. ఈ లేఖలను విడుదల చేయడం వెనుక మావోయిస్టు పార్టీకి చెందిన వారే ఉన్నారా...?? లేక నకిలీలు ఎవరైనా పుట్టుకొచ్చారా...?? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి 2024 ఆపరేషన్ ఖగార్ ప్రారంభం అయ్యేనాటికి దేశంలోని 16 రాష్ట్రాల పరిధీలో సుమారు 16వేల మంది మావోయిస్టులు దండకారణ్యంలో ఉన్నట్లు అప్పటి పాలకవర్గాలకు ఇంటలీజెన్స్ వర్గాలు సమాచారం అందించాయి. భద్రతా బలగాల పోలీస్ గాలింపు చర్యలు తట్టుకోలేక దండకారణ్యం నుండి జనారణ్యంలోకి వచ్చిన మావోయిస్టులు అందరూ ప్రభుత్వ, పోలీసులు ముందు లొంగిపోయారా....?? మరి కొంత మంది వేరే రూపంలో ఉండిపోయారా...?? అన్న అనుమానాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి దక్షిణ భారతంలో మరోమారు మావోయిస్టుల కదలికలు ప్రభుత్వాల దృష్టికి రావడంతో పలు రాష్ట్రాల పరిధీలో మరింత కట్టుదిట్టమైన చర్యలకు పోలీస్ వర్గాలు స్వీకారం చుట్టాయి.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT JAGTIAL

G.W.O.P No. 03 OF 2026

Between:**Arumulla Suresh** and two others (children)...Petitioner/Plaintiff AND The Sub Registrar Jagtial &. To whome soever it may concern...Respondents/DefendantsToR1: The Sub Registrar JagtialR2: The Municipal Commissioner JagtialR3: The Tahsildar Jagtial Urban R4 To whome soever it may concern.Whereas the above named petitioners/plaintiff have filed GWOP suit against the respondents 1 to 4, it may concern inspite of sending of notices you are evading to take the same. The case is posted to 16-07-2026 at 10:30 am, for your appearance and counter and defence if any before the Hon'ble court failing which the matter will be decided in your absence.(By Order of the Court)Bhumi Ramana KumarAdvocate for Petitioner/PlaintiffJagtial

RAMANA KUMAR BHUMI
B.Sc., M.A., LL.B.ADVOCATE
H.No. B-85, Dharoor Camp,
JAGTIAL-505 455 (T.S.) 99666 15514

బ్యాంకుల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్‌లో బ్యాంకు మేనేజర్లతో పోలీసుల అవగాహన సమావేశం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టంగా అమలు చేయాలని, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు సూచించారు. శుక్రవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల మేనేజర్లు, అధికారులతో భద్రతా చర్యలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు, ఆధునిక అలారం వ్యవస్థలు, స్ట్రాంగ్‌రూమ్ భద్రత, ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు నగదు రవాణా సమయంలో అన్ని భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, పోలీసులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని



బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాల నేపథ్యంలో ఖాతాదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ తెలియజేయవద్దని ప్రజలకు సూచించేలా చర్యలు చేపట్టాలని కోరారు.బ్యాంకు భద్రతకు సంబంధించిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తే నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని సీఐ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ చంద్రకుమార్, పోలీసు సిబ్బంది, సుల్తానాబాద్ పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

భూమి గట్టు వివాదం బలిగొన్న ప్రాణం

పెద్దమనిషిగా వ్యవహరించిన వ్యక్తిపై కర్రతో దాడి

అక్కడికక్కడే మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని దబ్బుతిమ్మయ్యపల్లి గ్రామంలో వ్యవసాయ భూమి సరిహద్దు వివాదం విషాదాంతానికి దారితీసింది. గ్రామంలో గత కొద్దిరోజులుగా కొనసాగుతున్న భూమి గట్టు వివాదం చివరకు ఒకరి ప్రాణాన్ని బలిగొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాజుల రాజనర్సయ్య (తండ్రి దుర్గయ్య), గాజుల రాజయ్య (తండ్రి హన్మయ్య) మధ్య వ్యవసాయ భూమి సరిహద్దు విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ వివాద పరిష్కారానికి నిర్వహించిన పంచాయతీలో కాంపెల్లి హన్మయ్య గాజుల రాజయ్య తరఫున పెద్దమనిషిగా వ్యవహరిస్తూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మంగళవారం జూలై 14న మరోసారి నిర్వహించిన పంచాయతీలో భూమి సరిహద్దు అంశంపై కాంపెల్లి హన్మయ్య చేసిన వ్యాఖ్యలు గాజుల రాజనర్సయ్యకు నచ్చకపోవడంతో అతడు తీవ్ర ఆగ్రహానికి గురై సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో కాంపెల్లి హన్మయ్య తన ద్విచక్ర వాహనంపై పాలను తీసుకుని హిమ్మత్ రావుపేట పాల సేకరణ కేంద్రానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని బైరి రాజేశం కిరాణా దుకాణం వద్ద గాజుల రాజనర్సయ్య అడ్డగించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, తన వెంట తెచ్చుకున్న కర్రతో హన్మయ్య తలపై బలంగా దాడి చేయగా తీవ్ర రక్తస్రావంతో కాంపెల్లి హన్మయ్య సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, హత్యకు దారితీసిన పరిస్థితులు, వివాదానికి గల పూర్తి కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొడిమ్యాల ఎస్ఐ నరేష్ వెల్లడించారు.

ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ భగత్‌నగర్‌లోనీ ఓ ప్రైవేట్ స్కూల్,అపోలో రీచ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందనీ హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ శిబిరంలో 204 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, స్థానికులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు.వైద్యుల నుంచి సూచనలు పొందారు. డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, డాక్టర్ అన్నం హరికృష్ణ నరాల సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. అపోలో రీచ్ హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ నాగ సతీష్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సదానందం, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇటువంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.



పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

జిల్లా శాఖ అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి



జూలపల్లి,ప్రభాతవార్త:పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ధర్నా సెంటర్ లో నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పిఆర్సి,6 డిఎ లు,పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సమస్యల న్యాయ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఉంది.పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్ ప్రకటన చేయాలి.ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ ల కు సంబందించి ఈ కుబెర్ లో పేరుకు పోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి.భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలి.6 డిఏల ప్రకటన విషయంలో గాని కదలిక లేదు.ఒక్కొక్క ఉద్యోగి ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.డిఎలు వెంటనే ప్రకటించాలి.పెన్షనర్స్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారు.జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి.కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ,మహిళా ఉపాధ్యాయుల,సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎంటిఎస్ ను అమలు చేయాలి.మోడల్ స్కూల్ 010 పద్దు విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలి ప్రభుత్వం తీసుకొచ్చిన 190 జీవో అమలు మిగతా డిపార్ట్మెంట్ పూర్తి చేసిన విద్యాశాఖ ఇంకా కూడా పెండింగ్లో పెట్టింది.అప్పీల్ చేసుకున్న అందరికి ఉత్తర్వులు ఇవ్వాలి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ వారికి ఓపిఎస్ అమలు చేయాలి.సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ఎల్పి వెనక్కి తీసుకోవాలి.మ్యానిఫెస్టో ఉన్నా సిపిఎస్ రద్దు అంశం ను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి,అందరికి పాత పెన్షన్ అమలు చేయాలి.అన్ని రకాల గురుకుల ఆశ్రమ,ఎయిడెడ్ పాఠశాలల సమస్యలతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు 40 శాతం మార్కులు అర్హత గా నిర్ణయం చేయాలి. 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి. ఆర్థిక,ఆర్థికేతర విషయాలపై కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా విస్మరిస్తుంది.జూన్ రెండు నుంచి హెల్త్ కార్డులు అమలు చేస్తామని చెప్పి మే నెల శాలరీ లో వాటా కోత విధించడం జరిగింది.ట్రస్ట్ ఏర్పాటు అసంబంధ్దంగా ఉంది.ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేణి జగన్,రాష్ట్ర బాధ్యులు ఎలగం కనకయ్య,జైపాల్ రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు విజయేంధర్ రెడ్డి,జిల్లా మహిళా ప్రముక్ మంజులత,పెద్దపల్లి డివిజన్ ఇంచార్జు లింగం శ్రీనివాస్,రామగుండం డివిజన్ ఇంచార్జు రమేష్,జిల్లా బాధ్యులు కటకం ప్రకాష్,నరేష్ రెడ్డి,పవన్,సతీష్,శశిధర్, ఐలయ్య,జితెంధర్,సురెంధర్,సుమిత్ర,వద్మజ,వినోద,శ్రీదేవి, స్వరూప, అరుణ,వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అనిల్ ప్రసాద్,రాజెందర్,ఆకుల శ్రీనివాస్,వీరాస్వామి,రమేష్ బాబు,లక్ష్మన్,గణేష్, రాజేష్, సతీష్ రెడ్డి,గంధం రమేష్,శ్రీనివాస్ రెడ్డి,మూల శ్రీనివాస్, గంగారెడ్డి,కిరణ్,ఉమాపతి రెడ్డి,దశరథ రెడ్డి,గోపి కృష్ణ, రవిందర్,వివిధ మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేణి జగన్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద మాజీ సర్పంచ్ భర్త ఆత్మహత్య యత్నం

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

ఎమ్మెల్యే అనుచరుల వేధింపులే కారణం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామపంచాయతి లో గల మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సమత భర్త పెద్దెల్లి రాజేందర్ రెడ్డి ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.తనపై ఎమ్మెల్యే అనుచరులు తప్పుడు కేసులు పెట్టడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాను అంటూ బాధితుడు ఆరోపించారు. వెంటనే స్పందించిన స్థానికులు, పోలీసులు ఆయనను అడ్డుకుని ప్రమాదం నుంచి కాపాడి చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నిందితుడికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

7600 జరిమానా జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మైనర్ బాలికని ప్రేమ పేరుతో వేదిస్తూ, బాలిక తల్లిదండ్రులు కుటుంబ వ సభ్యులపై దాడి చేసిన కేసులో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 7,600 జరిమానాజగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్‌లో నమోదైన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులు, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి కుటుంబసబ్యుల పై దాడి చేసి, అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరింపులకు సంబంధించిన కేసులో నిందితుడికి న్యాయస్థానం 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.7,600 జరిమానా విధించింది.వివరాల్లోకి వెళితే, 2022 ఆగస్టు నెలలో మల్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులు, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి కుటుంబసబ్యుల పై దాడి చేసి పాల్పడిన దుబ్బాక తిరుపతి వయస్సు: 42 సంవత్సరాల పై అప్పటి ఎస్. ఐ చిరంజీవి (ఐపీసీ) సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుడిపై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారు. కేసులోని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి గారు నిందితుడు దుబ్బాక తిరుపతి దోషిగా తేల్చి, అతనికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 7,600 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మాట్లాడుతూ, మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, లైంగిక దాడులు లేదా ఇతర అన్యాయాల విషయంలో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్టమైన దర్యాప్తు, సమర్థవంతమైన న్యాయ నిరూపణ చేపడతాయని పేర్కొన్నారు. సమాజంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరూ శిక్ష నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పీపీ రామకృష్ణారావు, దర్యాప్తు అధికారి సబ్‌ఇన్‌స్పెక్టర్ చిరంజీవి,సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ హరీష్ , సీఎంఎస్ కానిస్టేబుల్ శ్రీధర్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

ఓదెల,ప్రభాతవార్త: వానాకాలం-2026



సీజన్‌లో ఎలినినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో రైతులు వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ శాఖ సూచించిందని రైతులు దీనిని గమనించాలని ఓదెల మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారుఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తగినంత వర్షపాతం లేక జలాశయాలు, ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు తగ్గడంతో కాలువల ద్వారా సాగునీటి సరఫరాపై ప్రభావం పడనుందని అధికారులు తెలిపారు అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావం కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి ప్రస్తుతం నీరు ఉన్న బోర్లు, బావుల్లోనూ నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. దీంతో బోర్లు, బావుల ఆధారంగా వరి సాగు చేస్తే పంట చివరి దశలో నీటి కొరత ఏర్పడి తీవ్ర నష్టాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు

ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ 13 వ వార్డు 8వ వార్డులలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను మంగళవారం మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర పలువురు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యేవిధంగా బూతు స్థాయి నాయకులు బిఎల్ఓ లకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎనిమినేషన్ ఫారాలు 100 శాతం డిజిటలైజేషన్ అయ్యేలా ఆయా వార్డుల బూతు స్థాయి నాయకులు చూసుకోవాలని అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ తోట గంగాధర్, నాయకులు దాసరి రాజశేఖర్, ఆయా వార్డుల బిఎల్ఓ, బిఎల్ఏలు, వార్డు ఆఫీసర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఆయా వార్డుల వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పేద మధ్య తరగతి ప్రజలకు అండ ముఖ్యమంత్రి సహాయనిధి

అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది..

తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :

పేద, మధ్యతరగతి ప్రజల కొండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన రూ. 9 లక్షల 54 వేల 5వందల విలువ గల 23 చెక్కులను కాంగ్రెస్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇప్పటివరకు సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయల విలగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చు నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



లక్ష్యాల సాధన కోసమే టిఆర్ఎస్ చేరానున్నా డాక్టర్ రఘునందన్ రావు

కోరుట్ల, ప్రభాతవార్త :



లక్ష్యాల సాధన కోసం పనిచేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేనలో చేరుతున్నానని డాక్టర్ రఘునందన్ రావు అన్నారు. పట్టణంలోని ఇష్టా బాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న కోరుట్లలో కవితమ్మ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన సభలో అధికారికంగా పార్టీలో చేరుతానన్నారు. కవితమ్మ పంచజన్యం సంకల్పానికి ఆకర్షితుడై ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి కల్పన, వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమన్నారు. ప్రాంతీయ పార్టీల్లో ఉంటేనే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభిస్తుందని, 2001లో మెట్పల్లిలో వైద్య వృత్తిని ప్రారంభించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించానని, 2002లో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ఈ ప్రయాణానికి మీ అందరి ఆశీర్వాదం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుకేందర్ గౌడ్, రెండ్ల రాజన్న, నల్ల వెంకటేష్, అడ్లగట్ట సంతోష్ పాల్గొన్నారు

ప్రభురాయుడి కుంట కబ్జా ఆరోపణలపై విచారణ చేపడతాం

ఆక్రమణలు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తప్పవు: తహసీల్దార్ కె. వరంధన్

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి జీవనాధారంగా ఉన్న ప్రభురాయుడి కుంట కబ్జాకు గురవుతోందని వచ్చిన ఆరోపణలపై అధికారులు స్పందించారు. కుంట పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని భీమారం మండల తహసీల్దార్ కె. వరంధన్ స్పష్టం చేశారు. ప్రభురాయుడి కుంట పరిసర ప్రాంతాల్లో మట్టి పోసి కుంట విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారని, నీటి ప్రవాహ మార్గాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని రైతులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం వార్త దినపత్రిక లో వచ్చిన విషయం తెలిసిందే.ఈ విషయంపై తనకు ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని, మన్నెగూడెం గ్రామం నుంచి రైతులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు లేదా సర్పంచ్ ఎవరూ ఈ అంశంపై తనను సంప్రదించలేదని, పత్రికలో వచ్చిన కథనం ద్వారా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని తహసీల్దార్ పేర్కొన్నారు. కుంట ఆక్రమణలపై త్వరలోనే క్షేత్రస్థాయిలో విచారణ చేపడతామని, ప్రభుత్వ భూమి లేదా కుంట స్థలాన్ని ఎవరైనా ఆక్రమించినట్లు, అలాగే కుంటలోకి నీరు వచ్చే మార్గాలను ఎవరైనా అడ్డుకున్నట్లు తేలితే సంబంధిత వ్యక్తులతో పాటు వారికి సహకరించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు తమ పరిధిలోని సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిశీలించి చర్యలు చేపడతామని తహసీల్దార్ తెలిపారు.

దమ్మన్నపేట లో పశు వైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిబిరంలో 63 గోజాతి పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాలు వేశారు. పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, రైతులకు పాడికి ఆధారం పశుగ్రాసాల పెంపకం అని వివరించి, ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పశుగ్రాసాల పెంపకం చేపట్టాలని సూచించారు. సంవత్సరానికి పశువు ఒక ఈత ఈనితేనే పాడి రైతుకు లాభం చేకూరుతుందని మేడిపల్లి వెటర్నరీ డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్పంచ్ తొగరి రాజమణి లక్ష్మీపతి మాట్లాడుతూ గ్రామాలకే వచ్చి పశువైద్య సేవలు అందిస్తున్న ఇటువంటి ప్రత్యేక పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు, పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.

కోరుట్ల వార్త



అన్నపూర్ణ అమ్మవారి అనంత కృపతో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



అన్నపూర్ణ అమ్మవారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, సేవాభావంతో అత్యంత ఘనంగా జరిగింది. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి, అన్నపూర్ణ మాత కృపకు పాత్రులయ్యారు. స్థానిక శ్రీ సంకల్ప విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అన్నపూర్ణ మాత పూజ, అనంతరం గోపూజను ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ ఫణీంద్ర శర్మ గారు వైదికంగా నిర్వహించారు. కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు తోట గంగాధర్,దాసరి రాజ శేఖర్, రెంజర్ల కల్యాణి , దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త సురేష్, కోటగిరి చంద్రపాల్ పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ మహత్తర సేవా యజ్ఞంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివకుమార్, కోశాధికారి మంచాల రమేష్, సభ్యులు పల్లెర్ల మహేందర్, కట్కం రంజిత్, సాడిగే మహేష్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కంఠం సదాశివ, అందె శివ ప్రసాద్ లు పాల్గొన్నారు.

కోరుట్ల పురపాలక సంఘంలో "క్యాచ్ ది రైన్", "డ్రై డే" అవగాహన ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణ ప్రజలలో నీటి పొదుపు, పరిశుభ్రతపై చైతన్యం తెచ్చేందుకు కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ "జల శక్తి అభియాన్ 3.0" లో భాగంగా "క్యాచ్ ది రన్, దోమల నివారణే ధ్యేయంగా .."ప్రతిరోజు డ్రై డే" కార్యక్రమాలపై పట్టణంలో ఈ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ లు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పరిశుభ్రత, జల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పలు వార్డ్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, స్థానిక పట్టణ ప్రముఖులు, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ రెసిడెన్షియల్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బిసి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల జగిత్యాలను ఆకస్మికంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ సందర్శించారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ జనరల్ మీటింగ్ తదనంతరం బీసీ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సందర్శించి, అందులోని వంటశాల మరియు స్టోర్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థుల భోజన సదుపాయాల నాణ్యత గురించి అడిగి తెలుసుకునీ, ప్రతిరోజు అందజేసే బూస్టర్ మేను ను పరిశీలించి వాటి నాణ్యత మరియు కేటాయింపు గురించి చర్చించడం జరిగింది, అనంతరం విద్యార్థులతో పాటు పంక్తిలో కూర్చుని భోజనం చేశారు. అలాగే విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశించడం జరిగింది. అలాగే మోలిక సదుపాయాల గురించి విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు... మరియు కళాశాల భవనం గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగింది.. విద్యార్థుల ఆరోగ్యం పై కూడా సంబంధిత కళాశాల హెల్త్ సూపర్వైజర్ తో మాట్లాడి, ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవసిందిగా సూచించారు.విద్యార్థులకు ముఖ్యమంత్రి 40 శాతం డైట్ చార్జెస్ పెంచడం జరిగింది అలాగే రాష్ట్రంలోని స్కూల్ పిల్లలు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని కల్పించినందుకు గాను విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.దీనికిగాను విద్యార్థులు సంతోషంతో ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు... ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్, కౌన్సిలర్ సాయి కిరణ్, కో ఆప్షన్ మెంబర్స్ మరియు కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జయరాజ్, మరియు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావానికి రైతులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

సారంగాపూర్ ప్రభాత వార్త : రానున్న రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు.మంగళవారం సారంగాపూర్ మండలం కోనాపూర్ రైతు వేదికలో నిర్వహించిన ఖిరైతునేస్తంఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడారు.మంత్రి మాట్లాడుతూ, జూలై, ఆగస్టు నెలల్లో ఎల్ నినో ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని, దీంతో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు తగ్గాయని తెలిపారు. రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా భారత వాతావరణ శాఖ ఐ (ఎండి) శాస్త్రవేత్త డా. శ్రావణి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశాలు తగ్గాయని, జూలై 20 తర్వాత వర్షాలు పడే అవకాశం కేవలం 50 శాతం మాత్రమే ఉందని తెలిపారు. రానున్న 15 రోజుల్లో వర్షాలు కురవకపోతే జగిత్యాల జిల్లాలో భూగర్భ జలాల మట్టం మరో అర మీటరు వరకు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచిస్తూ, ప్రస్తుత కరువు పరిస్థితుల్లో వరి, పత్తి, పసుపు వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పేసర్లు, కందులు, అలసందలు, జొన్నలు, సజ్జలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని, అధిక నీటి అవసరమయ్యే పంటలకు దూరంగా ఉండి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రదీప్ రెడ్డి, కోనాపూర్ సర్పంచ్ ఆకుల రమేష్, కోనాపూర్ పాక్స్ చైర్మన్ జి. మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

రూ. 6.13 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

- చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన జూలై-2026 మాసానికి సంబంధించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సులకు దేశ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పార్టీలకు అతీతంగా సమిష్టిగా పనిచేస్తూ జగిత్యాలను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అలాగే జగిత్యాల పట్టణాన్ని ఆనుకుని ఉన్న చెరువులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమృత్ పథకం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని, సంబంధిత కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఆయా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా, సర్ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల పట్టణంలో మెరుగైన మోలిక వసతుల కల్పనతో సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. రూ. 6 కోట్ల 13 లక్షల అంచనా వ్యయంతో జగిత్యాల పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ సహకారంతో ఈ నిధులను త్వరితగతిన మంజూరు చేయించి పట్టణంలో అవసరమైన మోలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.చైర్‌పర్సన్ ఇటీవల మున్సిపల్ కమిషనర్ పేరుతో జరిగినట్లు ఆరోపణలు ఉన్న ఫోర్జరీ ఆధారిత రిజిస్ట్రేషన్ అంశంపై మాట్లాడుతూ, ఈ ఘటనను పాలకవర్గం పూర్తిగా ఖండిస్తోందని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ కమిషనర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, ఈ కేసు దర్యాప్తులో మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, తప్పుడు ప్రచారాలను ఖండించారు. దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులు, నూతన హౌసింగ్ కాలనీలలో రోడ్లపై గుంతలు పూడ్చడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జేసీబీల ద్వారా డ్రైన్లు, కాలువలను శుభ్రపరచడం, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను పూర్తిస్థాయిలో ప్రజల వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది.అనంతరం జాతీయ జల మిషన్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ సభ్యులందరూ జల ప్రతిజ్ఞ చేశారు. ప్రతి నీటిని ఒడిసి పట్టి రాష్ట్రంలోనే జగిత్యాలను ఇంకుడు గుంతల నిర్మాణంలో జగిత్యాలను అగ్రగామిగా నిలుపుదామని కమిషనర్ వార్డు సభ్యులందరూ సహకరించాలని కోరారు.వార్డు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగినదిఈ సమావేశంలో కమిషనర్ సత్య ప్రణవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో వ్యూహాత్మక నైపుణ్యం అవసరం

జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలు సమన్వయంతో వేగంగా స్పందించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో సివిల్ పోలీసు, ఆర్మ్డ్ రిజర్వ్ (ఎ ఆర్), క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్టి) సిబ్బందికి 'మాబ్ ఆపరేషన్ డ్రిల్' పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు, అల్లర్లు, నిరసనలు, సామూహిక ఘర్షణలు వంటి సందర్భాల్లో పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా, సంయమనంతో, వ్యూహాత్మకంగా వ్యవహరించే నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు.పోలీసు ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, తగిన వ్యూహంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తినప్పుడు సంయమనంతో వ్యవహరిస్తూనే, చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా తరచూ ఇలాంటి శిక్షణలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి ప్రత్యక్ష అవగాహన కల్పించారు ,లాఠీ డ్రిల్ ఫైరింగ్ గుంపులుగా చేరి అల్లర్లు సృష్టించే వారిని చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేసే విధానం, గ్యాస్ గన్ పేల్చే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అల్లరి మూకలు ఆకస్మికంగా దాడికి దిగినప్పుడు, స్వీయ రక్షణ పాటిస్తూనే వారిని ఎలా నిలువరించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, ,కరుణాకర్,రాజకుమార్,లక్ష్మీనారాయణ, ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు శాస్త్రవేత్తల సూచనలు

పూడూరు, తిర్మలాపూర్‌లో రైతు నేస్తం కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ నుండి వర్చువల్‌గా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎల్ నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల, లోటు వర్షపాతం వంటి అంశాలను రైతులకు వివరించారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వరి సాగును తగ్గించి నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అనంతరం రైతులు శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పంటల ఎంపిక, సాగు విధానాలు, నీటి యాజమాన్యం తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) రాజేష్, శ్రీలత, తిర్మలాపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేష్ రావు, అభ్యుదయ రైతు వెల్ముల రామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.



అరవింద్‌పై విమర్శలు సహించం
బీజేపీ నేతలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై మాజీ బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను సహించబోమని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.మంగళవారం మెట్‌పల్లి పట్టణ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ధోనీకెల నవీన్, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, కోరుట్ల రూరల్ అధ్యక్షుడు పంచర్ విజయ్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు.బీజేపీకి రాజీనామా చేసిన చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, డాక్టర్ రఘు ఎంపీ ధర్మపురి అరవింద్‌పై విమర్శలు చేయడం సరికాదన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో పార్టీకి నష్టం ఎవరి వల్ల జరిగిందో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు.



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత అరవింద్‌కే దక్కుతుందన్నారు. గతంలో పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారే ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరమని విమర్శించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆనంద్, బీజేపీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు బోడ్ల వసుధ నాగేష్, కోయల్ కార్ స్రవంతి పుడుకారపు కిషోర్ రెడ్డి , తిరునుల అర్జున్ మిట్టపల్లి కృష్ణమూర్తి, జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీష్, పాసికంటి శ్రీనివాస్, తల్లోజి భాస్కర్, సంకు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు
అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
: మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: బోనాల పండుగను భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఘనంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తెలిపారు. మంగళవారం వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులతో కలిసి శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయానికి నూతన రంగులు వేయించడం, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కొత్త డ్రైన్ నిర్మించడం, ఐదు జతల పోచమ్మ దేవాలయం వద్ద పాత మినీ వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్త ట్యాంక్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ లింబాద్రి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి రమేష్, నూనుగొండ నరేష్, గుడికందుల అజయ్, నాయకులు మైలారపు రాంబాబు, బంగారు కాళ్ల కిషోర్, ముఖీం, గజం రవి, మున్సిపల్ డీఈ నాగేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు
ప్రతి ఒక్కరు కృషి చేయాలి
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కి సన్మానం.
రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఇటీవల డి సి సి ప్రధాన కార్యదర్శి గా నియామకమైన మెటుపల్లి మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య ను మంగళవారం నర్సింగరావు సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోగిటి అంజయ్య మాట్లాడుతూ..జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతీ ఒక్క కార్యకర్త సహకారం అవసరమని,తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు.ఈకార్యక్రమంలో వెల్లుల్ల సర్పంచ్ గూడూరు తిరుపతి,ఎల్ఎస్ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,రాజ్ కుమార్, రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి
విశేష స్పందన
మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామపంచాయతీలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అధ్యక్షులు రేవెల్లి తిరుపతి మంగళవారం మాట్లాడారు. కోశాధికారి కళ్లెం నాగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన లైన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ కనుక సోమేశ్వర స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాన్ని కి సుమారు 250 మంది చికిత్సకు రాగా 60 మందిని ఆపరేషన్కు పంపినట్లు తెలిపారు. పేద ప్రజల పక్షాన నిలబడే లైన్స్ క్లబ్ ఎల్లప్పుడు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, అధ్యక్షులు రేవెల్లి తిరుపతి, కార్యదర్శి మండల స్వామి, కోశాధికారి కళ్లెం నాగిరెడ్డి, మెట్పల్లి అధ్యక్షులు శ్రీనివాసరావు, సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య, నాయకులు మరిపెల్లి మల్లయ్య కోటగిరి ఆనంద్ సోమారెడ్డి లక్ష్మారెడ్డి, సోమారెడ్డి గడ్డం లక్పతి రెడ్డి బాపురెడ్డి నల్ల ప్రవీణ్ ఏనుగు మాధవరెడ్డి మిల్క్ నవీన్ గంధాల శివప్రసాద్ మాధవ్ నల్ల ప్రవీణ్ సోమలింగారెడ్డి నోముల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి
: సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: ఓటర్ల జాబితా రూపకల్పన, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ కోసం బీఎల్ఓలు చేపడుతున్న ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కోరారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని 6, 7 వార్డుల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలై 18లోగా ప్రజలు బీఎల్ఓలకు సరైన సమాచారం అందించి, ఓటరు జాబితాలో తమ వివరాలు తప్పులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు నమోదు ప్రక్రియలో సహాయం చేసేందుకు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఖిహెల్ప్ డెస్క్లిలు ఏర్పాటు చేస్తున్నట్లు సూర దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకునూరి బాలరాజు, రాగుల జగన్, సబ్బని వేణు, గొప్ప దేవయ్య, కంసాల మల్లేశం, అలవాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ
బర్ల సూరికి సన్మానం
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బర్ల సూరి నియమితులైన సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి మంగళవారం ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని అలాగే మరెన్నో ఉన్నత పదవులు అధిరో హించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్, కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్,గుడికందుల అజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారపు రాంబాబు,ముకిం, బర్ల వంశీ పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి
పీపీఈ కిట్లు పంపిణీ
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య సిబ్బందికి పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్‌మెంట్ (పీపీఈ) కిట్లను పంపిణీ చేశారు. పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న సిబ్బంది ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కిట్లను చైర్మన్ లింబాద్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్,పందిరి రమేష్, గుడికందుల అజయ్,జావిద్ కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

భాష విద్యార్థికి సులభంగా అర్థం కావాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది అన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యధార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా



బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్ఎంలు వినియోగించి.. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద జిల్లా ఇందిరా మహిళా శక్తి భవనం సమీపంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సీడబ్ల్యూసీ ఆర్ఎం విష్ణువర్ధన్, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ని ఎకరాల స్థలం అందుబాటులో ఉందో ఆరా తీశారు. ఎన్ని ఎకరాల్లో ఎన్ని టన్నుల సామర్థంతో నిర్మిస్తారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, సీడబ్ల్యూసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఉపాధ్యాయులైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిని గోపి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట టిపియూఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పూర్తి మద్దతు ప్రకటించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, విద్యారంగ సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కొత్తగా ఎలాంటి ప్రయోజనాలు కోరడం లేదని,



చట్టబద్ధంగా తమకు రావలసిన హక్కులు, బకాయిలు, ప్రభుత్వమే ఇచ్చిన హామీల అమలును మాత్రమే కోరుతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి . వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ , పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , పాల్గొన్నారు

రగుడు జంక్షన్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు

రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

రగుడు జంక్షన్ వద్ద రోడ్డు భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రగుడు రౌండబౌట్ చౌరస్తా వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా రవాణా శాఖ, రోడ్లు, భవనాల శాఖ ,మున్సిపల్ శాఖ, ట్రాఫిక్ పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా మంగళవారం స్థల పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలను వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించడం జరిగిందన్నారు. రౌండబౌట్‌కు ముందు అన్ని దిశల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం.స్పష్టంగా కనిపించే విధంగా హెచ్చరిక బోర్డులు, దిశా సూచిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . రాత్రి సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగిన వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు .రౌండబౌట్‌ను ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు . జంక్షన్ వద్ద పొదలు, అడ్డంకులను తొలగించడం, స్పీడ్ కాల్మింగ్ చర్యలు చేపట్టి అధిక వేగాన్ని నియంత్రించడం చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు .ట్రాఫిక్ రద్దీ సమయాల్లో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ జరుగుతుందన్నారు .భారీ వాహనాలు, ఆటోలు మరియు ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పిస్తామన్నారు

దర్యాప్తు వేగవంతం చేసి.. నిందితులకు శిక్షలు పడేలా చూడాలి

పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నిందితులకు శిక్షలు పడేలా పోలీసు అధికారులు కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేయాలన్నారు. కేసుల విచారణలో ఫోరెన్సిక్, డిజిటల్, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు.. గంజాయి, గుడుంబా, పేకాట, పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. పెట్రోలింగ్ ముమ్మరం చేసి పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు, ఆర్ఐ సురేష్, ఎస్సైలు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త

ఎబివిపి ఆధ్వర్యంలో కళాశాలలు బంద్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి ఆధ్వర్యంలోమంగళవారం కళాశాల విద్యార్థులు బంద్ లో పాల్గొన్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని,4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.బడ్జెట్ కాలేజీలు సైతం మూత పడుతున్నాయన్నారు.రీయింబర్స్ మెంట్,స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు.రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించరాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, అజయ్,విష్ణు,అరవింద్,రిషి,చరణ్,ప్రవీణ్,అరుణ్,కుమార్,సలీం,ప్రవళిక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఓటర్ల జాబితా రూపకల్పన, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ కోసం బీఎల్ఓలు చేపడుతున్న ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కోరారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని 6, 7 వార్డుల్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూలై 18లోగా ప్రజలు బీఎల్ఓలకు సరైన సమాచారం అందించి, ఓటరు జాబితాలో తమ వివరాలు తప్పులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. ఓటర్లకు అవగాహన కల్పించడంతో పాటు నమోదు ప్రక్రియలో సహాయం చేసేందుకు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఖిహెల్ప్ డెస్క్ఖిలు ఏర్పాటు చేస్తున్నట్లు సూర దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకునూరి బాలరాజు, రాగుల జగన్, సబ్బని వేణు, గొప్ప దేవయ్య, కంసాల మల్లేశం, అలవాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులు ఎగుమామిడి సరిత,గంగా హనుమండ్లు,సద్ద శోబా,తాటికొండ చందు,రెడ్డి పరశురాం,జిందం సంతోష్,మల్లీశ్వరి,వేణు తదితరులు పాల్గొన్నారు..

కేటీఆర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

జిల్లా పరిషత్ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహకరించిన కేటీఆర్ కు తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం ఆధ్వర్యంలో పాలకవర్గం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ గతంలో సిఎన్ఆర్ నిధుల నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పనులు పున ప్రారంభమై ప్రభుత్వం మారడంతో పాఠశాల నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి అని అన్నారు.ఈ క్రమంలో విద్యార్థులు తరగతులు గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగిపోయిన ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం మాజీమంత్రి,ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసి దృష్టికి తీసుకువెళ్లగా కేటీఆర్ వెంటనే స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేశారని పేర్కొన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు

తుంగూరులో ఘనంగా బాలసభ

బాలల రక్షణ చట్టాలపై విస్తృత అవగాహన

గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ప్రత్యేక శ్రద్ధ

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్-1098 జిల్లా కోఆర్డినేటర్ శ్రీ కడారి శ్రావణ్ బాలల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల నిషేధం, మరియు పిల్లలపై లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే పోక్సో చట్టం గురించి గ్రామ ప్రజలకు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయబడినట్లు తెలుపుతూ, పిల్లలకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆపదలో ఉన్న పిల్లల రక్షణ, సంరక్షణ మరియు పునరావాసం కోసం చైల్డ్ హెల్ప్ లైన్-1098 ఉచిత అత్యవసర టోల్‌ఫ్రీ సేవ 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, అవసరమైనప్పుడు ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, పోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్-1098కు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ తరపున హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ హాజరై బాలల సంరక్షణ మరియు భద్రతకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్ శైలజ కూడా పాల్గొని మహిళల హక్కుల గురించి, బాలల పరిరక్షణ ప్రాధాన్యత గురించి మాట్లాడారు. ముఖ్యంగా కార్యక్రమం అత్యంత బాలల గురించి బాలల సభ కోసం ప్రత్యేకంగా శ్రద్ధ కనబరిచిన కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి అత్యంత పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సభకు హాజరైన బాల బాలికలకు కార్యక్రమం ముగిసేంత వరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్నాక్స్, మంచినీటి సౌకర్యాలను కల్పించారు. అంతేకాకుండా, విద్యార్థులను ప్రోత్సహిస్తూ సభలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి బహుమతులను అందజేశారు. బాలల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఇంత గొప్పగా చొరవ చూపిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ రాజగోపాల్ రావును హాజరైన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తుంగూరు గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, వివేకానంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర ప్రకాష్, ఉప సర్పంచ్ లింగన్న, వార్డు సభ్యులు బండారి తిరుపతి, మ్యాద శ్రీనివాస్, లాస్య శ్రీనివాస్, మహేష్, మమత, దోసరపు శ్రీనివాస్, మరియు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

బిజెపి సీనియర్ నాయకులు జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులూ ముదిగంటి రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం లోని స్థానిక పురాతన శివాలయం మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాలతో అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎ సి స్ రాజు, కౌన్సిలర్ అరవ లక్షి ్మ,చిట్ల గంగాధర్ , జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, చందా సుగునాకర్ రావు , దొండపటి జనార్ధన్ రెడ్డి , నారెందుల శ్రీనివాస్ , వేముల దేవారజం,బండి సత్యనారాయణ ,బత్తెటి ప్రభాకర్ ,సంగం గంగాధర్, గదాసు భూమయ్య, ఎడమల వెంకట్ రెడ్డి,వీరన్న , బోందుకురి శ్రీనివాస్, గడ్డల సుఘునకర్,బ్రమ్మంపెల్లి రాజేందర్ , వరంకశుం రవీందర్, మామిడాల రాములు,కొత్తకొండ బాలన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త...:

జగిత్యాల పట్టణంలో విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. అలాంటి తెలంగాణలోనే నేడు ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్లే ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యాయులకు 51 శాతం పీఆర్సీ అమలు చేసి వెంటనే ఫిట్‌మెంట్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్‌డీఏ బకాయిలు, ఇతర బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేసి, సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు సమస్యలు లేనప్పుడే వారు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని దావ వసంత సురేష్ కోరారు.



ఎరువుల ఉచిత రవాణా రద్దుపై 'సహకార' ఆగ్రహం!

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



తెలం గాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువుల ఉచిత రవాణా సదుపాయాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై జగిత్యాల జిల్లా సహకార సంఘాల ఫోరమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరమ్ ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయం వల్ల రైతాంగంపై తీవ్రమైన ఆర్థిక భారం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎరువుల కొనుగోలు ద్వారా ఉన్న ఉచిత రవాణాను నిలిపివేస్తూ తీసుకున్న తాజా నిర్ణయం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల పీఏసీఎస్ నిర్వహకులు సొంతంగా లారీలను మాట్లాడుకుని,రవాణా ఛార్జీలు భరించి ఎరువులు తెచ్చుకోవాల్సి వస్తుందని వారు వివరించారు. ఈ అదనపు నష్టాలను భరించలేక సహకార సంఘాలు ఎరువుల ఇండెంట్లు పెట్టడం నిలిపివేసే ప్రమాదం ఉందని,ఫలితంగా గ్రామాల్లో ఎరువుల కృత్రిమ కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు రంగప్రవేశం చేసి, నిర్ణీత ధర కంటే ఎక్కువ రేట్లకు ఎరువులను విక్రయించి రైతులను నిలువునా దోచుకునే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే,తాజా నిర్ణయంతో యూరియా లభ్యత మరింత క్లిష్టతరంగా మారుతుందని,ప్రభుత్వ నియంత్రణలో ఉండాల్సిన ఎరువుల పంపిణీ వ్యవస్థను పూర్తిగా ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి నెట్టేసేలా ఈ చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెప్పిన ప్రభుత్వం,రైతుల నోట్లో మట్టి కొట్టేలా ఎరువుల రవాణా ఛార్జీల భారాన్ని వారిపై వేయడం తగదని ప్రతినిధులు హితవు పలికారు. ప్రభుత్వం వెంటనే స్పందించి,ఎరువుల ఉచిత రవాణా రద్దు ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల ఫోరమ్ అధ్యక్షులు డా. రాజా సుమన్ రావు, జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, పోతారం సంఘ అధ్యక్షులు సాగర్ రావు, చందోలి సంఘం అధ్యక్షులు వెంకట మాధవ రావు,నూకపెల్లి సంఘం అధ్యక్షులు మధు సుధన్ రావుతో పాటు పలువురు సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

లింగంపేట గంగమ్మ బోనాలకు సర్వం సిద్ధం:

ముస్తాబైన చెరువు గట్టు



జగిత్యాల టౌన్, ప్రభాత వార్త...

జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు లింగంపేటలో బుధవారం రోజున జరగబోయే గంగమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. చెరువు గట్టుపై వెలసిన గంగమ్మ దేవాలయం భక్తుల సందడి కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జాతర మహోత్సవానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీటి వసతి,క్యూ లైన్లు,ఎండదెబ్బ తగలకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను పర్యవేక్షి ంచేందుకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లింగంపేట్ కౌన్సిలర్ సిరికొండ వరలక్షి ్మ శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు కిరణ్,శ్రీను,శేఖర్,గంగమ్మలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. నేటి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు. భక్తులందరూ ఈ జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని,ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన మిషన్ భగీరథ డి ఈ స్రవంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మిషన్ భగీరథ గ్రిడ్ డి ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యం స్రవంతి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. వెంట ఇ ఈ లు తదితరులు ఉన్నారు.

నవోదయే లక్ష్యం...ప్రతి విద్యార్థికీ అవకాశం...

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం కల్పించే జేఎన్‌వీఎస్‌టీ-2027 పరీక్షకు జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకొని,పరీక్ష రాసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు.జవహర్ నవోదయ విద్యాలయం, చొప్పదండిలో 2027-28 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే ఎంపిక పరీక్ష ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో అడిషనల్ కలెక్టర్ మంగళవారం తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న సుమారు 11 వేల మంది విద్యార్థులు ఉన్నారని, వారందరూ ఈ ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేలా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించి ఒక్క అర్హ విద్యార్థి కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని ఆదేశించారు.నవోదయ విద్యాలయాలు దేశంలోనే అత్యుత్తమ నివాస పాఠశాలలుగా గుర్తింపు పొందాయన్నారు. ఇక్కడ 100 శాతం ఉచిత విద్య, ఉచిత వసతి, భోజన సౌకర్యం, సీబీఎస్ఈ సిలబస్, త్రిభాషా విధానం, ఆధునిక బోధన, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఒత్తిడి లేని విద్యా వాతావరణం, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఇది జీవితాన్ని మలిచే అరుదైన అవకాశమని పేర్కొన్నారు.జేఎన్‌వీఎస్‌టీ-2027కు ఆన్‌లైన్ దరఖాస్తులు జూలై 2 నుంచి ప్రారంభమయ్యాయన్నారు.జూలై 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారనీ,నవంబర్ 28, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీపీఓ జగదీశ్వర్, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అయాజ్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపల్ కమిషనర్లు కిషన్, మల్లికార్జున్, నాగరాజుచొప్పదండి నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీ 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఎలగందుల గ్రామానికి చెందిన 1983-84 విద్యా సంవత్సరపు పదో తరగతి (ఎస్ఎస్సీ) బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం రేకుర్తిలోని ల్యాంప్స్ ఫామ్ హౌస్‌లో ఘనంగా నిర్వహించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పాఠశాల విడిచి 42 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మిత్రులంతా ఒకే వేదికపై చేరి తమ బాల్యస్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజుల్లోని మధుర సంఘటనలను, స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. 2010లో తొలిసారిగా సమ్మేళనం నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించడమే కాకుండా, పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసి అభివృద్ధికి సహకరించామని వారు గుర్తుచేసుకున్నారు. 16 ఏళ్ల విరామం తర్వాత జరిగిన ఈ సమావేశం పాత స్నేహాలను మరింత బలపరిచిందని పేర్కొన్న మిత్రులు, ఇకపై ప్రతి ఏటా సమావేశం కావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నట్లు వివరించారుఈ సందర్భంగా ఆర్. వెంకటయ్య, కొండలరావు, నారాయణరెడ్డి వంటి తమ గురువుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశీస్సులతో తాము సాధించిన విజయాలను గుర్తుచేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనాల కిషన్ (ఏఎస్సై), మామిడి రమేష్ (ఎస్సైపీఏ), కోటేశ్వర్ (లేబర్ ఆఫీసర్), జి. శ్రీనివాస్ (డిఏఓ), రాచమల్ల సుగుణాకర్, ఆంజనేయులు, ఉమ్మర అలీ, స్వామి, ఉమాదేవి, వనజ, శాంతా, పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 31 మొబైల్ ఫోన్ల గుర్తింపు

బాధితులకు అప్పగించిన వన్ టౌన్ పోలీసులు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:




సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్)పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన సుమారు రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లను వాటి యజమానులకు పోలీసులు అప్పగించారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసి కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి పాల్గొని బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు.ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుంటే, ఫోన్లను గుర్తించి తిరిగి అప్పగించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు.ఈ మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు , పోలీసు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.

రాబోయేది తెలంగాణలో బిజెపి సర్కార్

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :



రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సర్కార్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి పాల్గొని మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే పార్టీ కార్యక్రమాలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ అంశాలపై అవగాహన కల్పించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు రాపాక ప్రవీణ్,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియపురం లక్ష్మణచారి, ప్రధాన కార్యదర్శులు శీలం కుమార్, బాషబోయిన ప్రదీప్ యాదవ్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


చెస్ చాంపియన్‌షిప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

18, 19న కరీంనగర్ వేదికగా పోటీలు..

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జులై 18, 19న నిర్వహించనున్న 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్‌షిప్-2026 వాల్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ మేధో వికాసానికి దోహదపడే అత్యుత్తమ క్రీడ అని, ఇలాంటి జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభిస్తుందన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని చెబుతూ, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే చెస్ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు మొత్తం రూ.1,25,000 నగదు బహుమతులు, ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు సృజన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారంలో విఫలమైన మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. హాస్టళ్లలో మెరుగైన భోజనం అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు..అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఎస్ఆర్ఆర్ కళాశాలలో కొత్త హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి కరీంనగర్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, సహాయ కార్యదర్శి భోగేశ్వర్, కమిటీ సభ్యులు రత్నం సురేష్, రోహిత్, నరేష్, మానస, జాన్సన్, సిద్ధు, రాహుల్, రిషి, అభి, అర్ఫాన్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

యశోదలో అత్యాధునిక రోబోటిక్ కిడ్నీ మార్పిడి సేవలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ ప్రాంత ప్రజలకు అత్యాధునిక యూరాలజీ వైద్య సేవలు, ప్రపంచస్థాయి రోబోటిక్ సర్జరీ నిపుణుల సేవలను మరింత చేరువ చేసేందుకు యశోద హాస్పిటల్స్, హైదరాబాద్ ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందనీకన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ యూరో ఆంకాలజిస్ట్ ,కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా. కౌశిక్ అమన్‌చర్ల అన్నారు. మంగళవారం కరీంనగర్ యశోద ఆసుపత్రిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.కిడ్నీ, ప్రోస్టేట్, మూత్రాశయ సంబంధిత సంక్లిష్ట వ్యాధుల చికిత్స కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే నిపుణుల సలహాలు, పూర్తిస్థాయి పరీక్షలు, అత్యాధునిక చికిత్సా విధానాలు,ఫాలోఅప్ సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. క్యాన్సర్ చికిత్స, కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ సమస్యలు, సంతానలేమి, పిల్లల యూరాలజీ సమస్యలు,కిడ్నీ మార్పిడి వంటి సమగ్ర సేవలను యశోదా బృందం అందిస్తుందని వివరించారు.రోబోటిక్ సర్జరీతో కిడ్నీ క్యాన్సర్ వంటి వ్యాధులకు చికిత్స చేయడం వల్ల ఆరోగ్యకరమైన కణజాలం దెబ్బతినకుండా మాడవచ్చన్నారు. రోగులకు తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి,త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని డా. కౌశిక్ వివరించారు. ముఖ్యంగా కిడ్నీ మార్పిడిలో వయస్సు మళ్ళిన దాతల నుండి కూడా విజయవంతంగా అవయవాలను సేకరిస్తూ రోగులకు కొత్త జీవితాన్ని అందిస్తున్నామని తెలిపారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్య బృందం, అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ఈ సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సేవలకు సంబంధించి మరిన్ని వివరాలు లేదా కన్సల్టేషన్ కోసం కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ శ్రావణ్‌ను 7075703537 నంబరులో సంప్రదించవచ్చన్నారు.ప్రెస్ మీట్ లో యశోదా హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ (కార్పొరేట్ రిలేషన్స్) జి. సుధీర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, విధులకు డుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం ఇల్లందకుంట మండలం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, మందుల పంపిణీ వంటి సేవలు ప్రభావిత మవుతున్నాయని అన్నారు. ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ విధులకు డుమ్మా కొడుతూ, ఆసుపత్రి పని నిమిత్తం పై అధికారుల వద్దకు వెళుతున్నట్లు ఆసుపత్రి వర్గాలకు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, డ్యూటీ కి డుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ సొంత పనులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు. ఈ మెడికల్ ఆఫీసర్ కు ఉన్నత అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని స్థానికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. దీంతో మెడికల్ ఆఫీసర్ లేని లోటును పల్లె దావఖానా ఇన్చార్జి డాక్టర్ భర్తీ చేస్తున్నారన్నారు. మెడికల్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అవసరమైన టాబ్లెట్లు, ఇతర అత్యవసర మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీపీ మాత్రలు, ఇన్సులిన్



లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. పేషంట్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న నర్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలైనా ఆసుపత్రికి రాలేదని సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే ప్రధాన వైద్య ఆధారమని, ప్రభుత్వం వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, అవసరమైన మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచడంతో పాటు, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మిల్కూరి వాసుదేవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్వూరి రాము, తిప్పర బోయిన శ్రీకాంత్, కొత్తూరు మల్లయ్య, రావుల రమేష్, నరేష్, సంపత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఆధ్యాత్మిక వైభవం

వారాహి మాత మాలధారణలు..



జమ్మికుంట,హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం మరో ఆధ్యాత్మిక ఘట్టానికి శ్రీకారం చుట్టారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం నిర్మాణానికి తొలి అడుగుగా సోమవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ మొట్టమొదటిసారిగా వారాహి మాలాధారణ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ గురు స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కంకణబద్ధులై వారాహి మాలలు ధరించి అమ్మవారిని ప్రార్థించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. కార్యక్రమానికి హాజరైన భక్తులు "జై వారాహి మాత", "అమ్మవారి శరణం" అంటూ భక్తి పారవశ్యంలో నినాదాలు చేశారు. వారాహి అమ్మవారి అనుగ్రహంతో ఆలయ నిర్మాణం సాఫీగా పూర్తై, ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత ఆధ్యాత్మిక కేంద్రంగా అవతరిస్తుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ, శ్రీ వారాహి అమ్మవారు శక్తి స్వరూపిణి అని, ఆమె అనుగ్రహం ఉన్న చోట సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. జమ్మికుంటలో వారాహి అమ్మవారి ఆలయం నిర్మాణం భక్తులకు ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి భక్తుడు తనవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి మహా కుంభాభిషేకాన్ని వైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొం దిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నిత్యపూజలు, ప్రత్యేక హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేలా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. శ్రీ వారాహి అమ్మవారి ఆలయ నిర్మాణానికి తొలి అడుగుగా నిర్వహించిన ఈ మొట్టమొదటి వారాహి మాలాధారణ కార్యక్రమం జమ్మికుంట ఆధ్యాత్మిక చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలిచిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల సహకారంతో నిర్మితమయ్యే ఈ ఆలయం భవిష్యత్తులో జమ్మికుంటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందాలని వారు ఆకాంక్షించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహర్, వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి, బోనగిరి రాజేందర్, సామల ప్రతాపరెడ్డి, పెదులాపురం అశోక్, శ్రీధర్ స్వామి, కిరణ్ స్వామి, కోమల్ రెడ్డి, మురళి స్వామితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హుజురాబాద్‌లో మధ్యాహ్న భోజన సిబ్బందికి చీరల పంపిణీ

-- సేవా స్ఫూర్తిని చాటుకున్న గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సహాయకులు, స్కావెంజర్లకు గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ సుమారు 120 చీరలను అందజేశారు. శ్రవ్య పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి నరెడ్ల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ... విద్యాశాఖకు డాక్టర్ జగదీశ్వర్ అందిస్తున్న సేవలను అభినందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే వంటగదిని పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు రుచికరమైన, ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించిన ఆయన, బిల్లుల చెల్లింపులో ఎటువంటి జాప్యం ఉండదని భరోసా ఇచ్చారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... 2011 నుండి టాలెంట్ పోటీలు, పరీక్ష ప్యాడ్లు, ప్లేట్ల పంపిణీతో పాటు అనాథలు, వృద్ధులు, ఉపాధి కూలీలకు డాక్టర్ జగదీశ్వర్ చేస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. దీనిపై డాక్టర్ జగదీశ్వర్ స్పందిస్తూ, తాను ఏ ఒక్కరి గుర్తింపు కోసం కాకుండా, ఒక ఉపాధ్యాయునిగా విద్యార్థులకు, సమాజానికి తన వంతు బాధ్యతగా ఈ సేవలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు మేరీ శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, శవ్ర పబ్లిక్ స్కూల్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు పాల్గొన్నారు.



హుజూరాబాద్

వర్షాలు కురవాలని.... సంప్రదాయ కప్పతల్లి ఆట.

వీణవంక, ప్రభాత వార్త :



నెల రోజులగా వర్షాలు కురవకపోవడంతో మొలసిన పత్తి మొక్కలు ఎండిపోయే స్థితికి చేరుకోగా, వరి నార్లు పెరిగి నాట్లు వేసే సమయములో బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న దృశ్యాన్ని చూస్తున్న రైతన్నలు ఆవేదనను దిగ మింగుకుని దేవుడే దిక్కని భావించిన వీణవంక మండలములో నీ పోతిరెడ్డి పల్లి గ్రామము లోని రైతులు మంగల వారం శివాలయములో శివున్నినీటితో ముంచెత్తి వర్షాలు కురవాలని పూజలు చేశారు.అనంతరం ,గ్రామములో నీ వీధుల గుండా రైతులతో పాటు గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిల్యయ్య సంప్రదాయ కప్పతల్లి ఆట ఆడి ప్రజల మన్నలను పొందాడు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షాలతో చెరువులు,కుంటలు నిండి,ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు , మహిళలు,యువకులు పాల్గొన్నారు.

సిపి తో అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకొన్న ఎస్సై,పోలీసులు.

వీణవంక, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రం లో నీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సోమవారం రాత్రి జరిగిన అర్ధ వార్షిక సమీక్ష సమావేశంలో హుజురాబాద్ డివిజన్ లో వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి,పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఎన్.మోహన్,పోలీసులు శ్రీధర్, డి.అవినాష్, ఎన్.కోమల్ రెడ్డిలు ఉత్తమ ప్రతిమ కనబరిచినందున గుర్తించిసిపి గౌస్ ఆలం వారికి ప్రశంసా పత్రాలతో పాటు అవార్డులు అందజేశారు.

ప్లంబర్ల, ఎలక్ట్రీషియన్ ల సమస్యలు పరిష్కరించాలని పట్టణంలో ర్యాలీ

జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త: సమాజంలో మధ్య తరగతి



జీవితాన్ని గడుపుతున్న ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్వయం కృషి ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు మోరె రవి, ప్రధాన కార్యదర్శి జున్నుతుల శ్రీనివాస్, శుభజ్యోతి ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంగెం వెంకటస్వామి, జున్నుతుల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్ లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ పట్టణంలో వేర్వేరుగా ర్యాలీ నిర్వహించి హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్ కు వినతి పత్రంలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లంబర్, ఎలక్ట్రీషియన్ లు పని చేసుకుంటూ జీవిస్తున్న కార్మికులు పేదరికంలో ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని, సంఘ భవనంల కోసం ప్రభుత్వ స్థలం ఒక గుంట కేటాయించాలని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని తమ కూలీ రేట్లను పెంచడం జరిగిందని, పెంచిన కూలి రేట్లు అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం లేబర్ కార్డులను 60 ఏళ్ల నుండి 70 ఏళ్ల వరకు వర్తించేలా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలి

ఇంజనీరింగ్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అభివృద్ధి పనులను సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గ్రామీణ ప్రాంతాల పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో డీఎంఎఫ్‌టీ, సీఎసఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రొజెక్టర్ ద్వారా పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కలెక్టరేట్ నుంచి మంజూరైన గ్రామీణ అభివృద్ధి పనులన్నింటినీ ఈ ఏడాది సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడైనా క్రిటికల్ గ్యాప్స్ ఉన్నట్లయితే వెంటనే గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను



ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ భవనాల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, చిన్నారులకు సురక్షితమైన, మెరుగైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షి స్తూ ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్‌లో కేరళ మోడల్ విద్యార్థుల సత్తా

ఆరుగురికి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత

మెదక్‌లో పతకాలే లక్ష్యంగా సన్నద్ధం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధించారు. వివిధ విభాగాల్లో రాణించిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు.అండర్16 విభాగంలో జరిగిన 1 కిలోమీటర్ పరుగుపందెంలో కె. యశ్వంత్, ఎ. వైశాలి ద్వితీయ స్థానాలు సాధించగా, 2 కిలోమీటర్ల పరుగుపందెంలో టి. సాయి విష్ణు, పి. ఆరాధ్య ద్వితీయ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో జరిగిన 600 మీటర్ల పరుగుపందెంలో కె. వినూత్న ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, జి. చరిత ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.ఈ నెల 18వ తేదీ నుంచి మెదక్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరఫున ఈ క్రీడాకారులు పోటీ పడనున్నారు.రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మరిన్ని పతకాలు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్. నాయర్, వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్. నాయర్, పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. గట్టయ్య, ఉపాధ్యాయులు రాజయ్య, కిరణ్, పీటీలు అజయ్, రాజు అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ఇదే పట్టుదలతో రాణించి పతకాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైతులు సహకరించాలి

అంతర్గాం, ప్రభాతవార్త :

అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి వద్ద నిర్మించనున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైతులు సహకరించాలని పెద్దపల్లి ఆర్ డి ఓ గంగయ్య అన్నారు. మంగళవారం కుందనపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం లో భూములు, ఇళ్ళు కోల్పోతున్న రైతులు, యజమానులతో సమావేశం నిర్వహించి ఆర్ డి ఓ ఈ మేరకు మాట్లాడారు. రైల్వే సంస్థ కాజీపేట, బల్హార్ష స్టేషన్ ల మధ్య గల అన్ని రైల్వే గేట్లు తొలగించి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం లో భూములు, ఇళ్ళు కోల్పోతున్న నిర్వాసితులకు సరియైన పరిహారం చెల్లించి న్యాయ చేస్తామని అన్నారు. అతి త్వరలో మరోసారి రెవిన్యూ ద్వారా ప్రతి పాధిత బ్రిడ్జి నిర్మాణ స్థలాలు సర్వే నిర్వహించి ఎవరి భూమి ఎంత పోతున్నదో ఫైనల్ చేసి గ్రామ పంచాయతీ వద్ద లిస్ట్ ను బోర్డు పై ప్రదర్శిస్తామని తెలిపారు. సర్వే విషయం లో ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో స్థానిక అంతర్గాం తహసీల్దార్ దృష్టి కి తీసుకరావాలని సూచించారు. పరిహారం చెల్లింపులో రైతులు సరియైన రేటు రాలేదని భావిస్తే జిల్లా కలెక్టర్ కు విన్నవించుకుంటే రైల్వే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమం లో తహసీల్దార్ ప్రసాద్ రావు,సర్పంచ్ అరుకుటి కొమురయ్య, గిర్దావర్ రమేష్, సర్వేయర్ లలిత,జి పి ఓ పోచయ్య,ఉప సర్పంచ్ మేకల విద్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పంట మార్పిడితోనే రైతులకు ఆర్థిక పురోగతి

100 శాతం సబ్సిడీతో కూరగాయల నారు పంపిణీ

సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము పిలుపు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: రైతులు సాంప్రదాయ వరి, పత్తి పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపినప్పుడే అధిక లాభాలు గడించవచ్చని పెద్దపల్లి మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము అన్నారు. మండల పరిధిలోని బందంపల్లి, ఆపన్నపేట శివార్లలో సాగవుతున్న కూరగాయల తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను ఎంచుకుని పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. బోర్ల కింద, బావుల కింద డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని ఉపయోగించి కూరగాయలు, పండ్ల తోటలతో పాటు పామాయిల్ సాగు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా టమాట, మిర్చి, వంకాయ కూరగాయల నారును 100 శాతం సబ్సిడీతో అందిస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. ఆధునిక వ్యవసాయ విధానాలైన మల్చింగ్ పద్ధతిని పాటిస్తూ నాణ్యమైన దిగుబడులు సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూరగాయలు సాగు చేస్తున్న స్థానిక రైతులు పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

బీజేపీ సర్ కోఆర్డినేటర్‌గా గొట్టెముక్కల సురేష్ రెడ్డి నియామకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బిజెపి సర్ అసెంబ్లీ కోఆర్డినేటర్, మండల ఇన్‌ఛార్జిలను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు నియామకాలు జరిగాయని పేర్కొన్నారు. నియమించబడిన వారిలో గొట్టెముక్కల సురేష్ రెడ్డిని పెద్దపల్లి అసెంబ్లీ సర్ కోఆర్డినేటర్‌గా నియమించగా, మండల ఇన్‌ఛార్జిలుగా శివంగారి సతీష్ (పెద్దపల్లి టౌన్), దాది సంతోష్ (పెద్దపల్లి రూరల్), నల్ల మనోహర్ రెడ్డి (కల్వ శ్రీరాంపూర్, ఓదెల), ఎస్. మహేందర్ (సుల్తానాబాద్ టౌన్), కసగోని నిర్మల (సుల్తానాబాద్ రూరల్), అమరగాని ప్రదీప్ (జూలపల్లి), తీగల అశోక్ గౌడ్ (ఎలిగేడు)లను నియమించారు. ఓదెల మండలానికి అర్జున్ రామ్‌జాను సబ్ ఇన్‌ఛార్జిగా నియమించారు. నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర నాయకత్వం అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ విజయవంతంగా నిర్వర్తించాలని కోరారు.

సింగరేణి సీఎస్ఆర్ నిధులతో వడకాపూర్ జడ్పిహెచ్ఎస్

పాఠశాల,గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన

బీజేపీ యువ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్

జూలపల్లి,ప్రభాతవార్త:సింగరేణి భరోసా యాత్ర సందర్భంగా కాటారం



విచ్చేసిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ని బీజేపీ యువ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎస్ఆర్ నిధుల ద్వారా జూలపల్లి మండలం లోని వడకాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన పాఠశాల భవనం, అదనపు తరగతి గదులు, విద్యార్థులకి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే గ్రామంలో తాగునీటి సౌకర్యం, హైమాస్ట్ ఎల్ఈడీ లైట్లు, గ్రంథాలయం, ఇతర ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి కూడా సింగరేణి సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, గ్రామ ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ వినతిపత్రాన్ని అందజేసినట్లు ఎర్రోళ్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైన మేరకు సింగరేణి సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు సహకారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎర్రోళ్ల శ్రీకాంత్ వెల్లడించారు.

హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ మోడల్ స్కూల్ ని మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా 14 సంవత్సరాల యువ కిశోర బాలికలకు హెచ్ పి వి వాక్సిన్ గురించి అవగాహన కల్పించారు.ఎలిజిబిలిటీ వయస్సు గల బాలికలను హెచ్ పి వి వ్యాక్సిన్ కి ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత,ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డ వివాహానికి... పుస్తె మట్టెలు

అందించిన సామాజికవేత్త తూడి లచ్చన్న

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గం లో అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో ముందు వరసలో ఉంటున్న సామాజికవేత్త తూడి లచ్చన్న నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మల్యాల వెన్నెల వివాహానికి తూడి లచ్చన్న పుస్తె, మట్టెలు అందజేశారు. వెన్నెల తండ్రి మరణించగా, కనీసం వారికి ఇల్లు కూడా లేదు. పెళ్లి కుదరడంతో వెన్నెల పరిస్థితిని తూడి లచ్చన్నకు వివరించడంతో వెంటనే స్పందించిన రెండు లక్షల పుస్తె, మట్టెలు అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. వెంటనే స్పందించి వెన్నెల పెండ్లికి సహాయం చేసిన తూడి లచ్చన్నను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అత్యుత్తమ పనితనానికి అందిన అవార్డు సిపి నుంచి అవార్డు అందుకున్న ఎస్ఐ నరేష్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చేసే పనిలో అంకితభావం, నిబద్ధత కలిగి ఉన్నట్లయితే సాధించడం తేలికే అవుతుందని నిరూపించిన చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి కి పోలీస్ యంత్రాంగం నుండి ప్రశంసలతో పాటు అవార్డు లభించింది. ఈ మేరకు కరీంనగర్ నడిబొడ్డున పిఎంజె జ్యువెలరీ షాపులో పట్టపగలు అంతరాష్ట్ర ముఠా దొంగలు దోపిడీ చేసిన విషయం విధితమే. ఈ కేసును చేదించడంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషించారు. దీంతో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఎక్సలెంట్ పర్ఫార్మెన్స్ అవార్డును నరేష్ రెడ్డికి ప్రకటించడంతో మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. చొప్పదండి సర్కిల్ పరిధిలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తోపాటు గంగాధర ఎస్సై వంశీకృష్ణ కూడా ఈ అవార్డును అందుకోవడం పట్ల సర్కిల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

నాయి బ్రాహ్మణులను చైతన్యవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు మొండయ్య

చొప్పదండి,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో నాయి బ్రాహ్మణులను సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నీలం మొండయ్య కోరారు. మేరకు మంగళవారం చొప్పదండిలో గ్రామ శాఖ అధ్యక్షులు గర్షకుర్తి రమేష్, ప్రధాన కార్యదర్శి గర్శకుర్తి కనకయ్య ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గ్రామాల వారీగా సభ్యత్వాలను సేకరించాలని సమావేశం తీర్మానించింది. సభ్యత్వాల సేకరణకు శ్రీ గాద నారాయణ, శ్రీ గాదరాజు, గర్షకుర్తి రమేష్, శ్రీ గాద గట్టయ్య, శ్రీ గాద లక్ష్మణ్ లతో కూడిన కమిటీని వేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్, జిల్లా ఉపాధ్యక్షులు కంది వెంకటేష్, జిల్లా యువజన సంఘం కో కన్వీనర్ ఓరుగంటి వేణు, సీనియర్ నాయకులు శ్రీ గాద గట్టయ్య, శ్రీ గాద నారాయణ, ఘర్షకుర్తి కనకయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత

చొప్పదండి,ప్రభాతవార్త:



తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారంచొప్పదండి రైతు వేదికలో మునిసిపల్ చైర్మన్ వడ్లూరి సరిత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులకు అనుకూలంగా నీటి ఎద్దడిని తట్టుకునేటువంటి అపరాలు మొక్కజొన్న పంటలను వేసుకోవాలి అని మరియు నీటి లభ్యత సరిపడా ఉన్నటువంటి రైతులు మాత్రమే వరి నాట్లు వేసుకోవాలని మిగతా రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని తెలిపారు. పత్తి, మొక్కజొన్న, కూరగాయలులో డ్రిప్పును ఉపయోగించి నీటిని ఆదా చేసుకుంటూ పంట పండించుకోవాలని తెలిపారు.భూపాల పట్నం, ఆర్జకొండ, గుమ్లాపూర్, సాంబయ్యపల్లే గ్రామాలలో రైతులకు నీటి ఎద్దడి తట్టుకునే పంటలు, ప్రత్యామ్నాయ పంటలు పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్నినో ప్రభావం గూర్చి, తక్కువగా వర్షపాతం నమోదైనది కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎల్నినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని నేలలో తేమ తగ్గే అవకాశం, చెరువులలో, బావులలో, బోర్లలో నీటి నిలువలు తగ్గి పంటలు ఎదుగుదల మందగించి దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులకు తెలిపారు.సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల వ్యవసాయ అధికారి మమత, ఎ ఇ ఓ లు రమ్య జ్యోత్స్న, కవిత, సంపత్, భావన, యోగేశ్వర్, అధికారులు, భూపాల పట్నం సర్పంచ్ ఎం సంజీవ్, ఉపసర్పంచ్ మునిగాల నరేష్, సాంబయ్యపల్లే సర్పంచ్ మాచర్ల రమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

విద్యుత్ సరఫరాకు ఆదేశాలు ఎమ్మెల్యే

మేడిపల్లి సత్యం ఆదేశాలతో కలెక్టర్ పరిశీలన

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్ప దండి నియోజకవర్గ కేంద్ర పరిధిలోని బీసీ కాలనీలో నిర్మించిన ప్రభుత్వ వంద పడకల ఆసు పత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి కొనసాగడానికి ఇంకా ఏమి పెండింగ్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాతో పాటు ఫర్నిచర్ పెండింగ్లో ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. వెంటనే విద్యుత్ కనెక్షన్ కు సంబంధించిన ఏర్పాట్లను నిజామాబాద్ లో ఉన్న అధికారులతో మాట్లాడి పూర్తిచేయాలని ఆదేశించారు. ఫర్నిచర్ కు సంబంధించిన వాటిని కూడా త్వరగా అందించేందుకు ఏర్పాటు చేయాలని అధికారులతో మాట్లాడారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి లోని వంద పడకల ఆసుపత్రిని పరిశీలించి త్వరగా ప్రారంభించేందుకు కావలసిన ఏర్పాట్లను త్రికరణ పూర్తి చేయాలని కోరడం తో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా చొప్పదండిలోని వంద పడకల ఆసుపత్రిని సందర్శించి పూర్తిస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు మాసాలలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, తహసిల్దార్ నవీన్ కుమార్, కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ముద్ద రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ తో పాటు ఆలూరు అధికారులు పాల్గొన్నారు.



నీటి సంరక్షణ మన.... భవిష్యత్తుకు రక్షణ

వర్షపు నీటిని ఒడిసి పట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



వర్షపు నీటిని ఒడిసి పట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది, నీటిని సంరక్షి స్తే మన భవిష్యత్తుకు రక్షణ ఇస్తుందని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం క్యాచ్ ది రైన్ వర్షపు నీటిని ఒడిసి పట్టండి అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలు నినాదాలు చేస్తూ వర్షపు నీటిని ఒడిసి పట్టాలంటు ర్యాలీ చేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమళ్ళ మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజు, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, కొత్త సుమలత గంగారెడ్డి, జిట్ట మంగ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజల కష్టాల్లో తోడుగా ప్రతి పేద కుటుంబానికి భరోసాగా

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గం లో పేదల కష్టాల్లో తోడుగా ఉంటూ వారి కన్నీళ్లను తుడ్చుతూ... ప్రతి పేద కుటుంబానికి తానున్నానంటూ భరోసాగా నిలుస్తూ వస్తున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నిరుపేదలు అనారోగ్యాలకు, ప్రమాదాలకు గురై వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో కార్పొరేట్ వైద్యం కై ఎదురుచూస్తున్న తరుణంలో నియోజకవర్గంలో పార్టీలకతీతంగా వారు ఎవరు అని చూడకుండా మీకు నేనున్నానంటూ వైద్య ఖర్చులకు ప్రభుత్వం నుండి అత్యవసరంగా ఎల్ ఓ సి లు మంజూరు చేస్తూ వారికి ఆపన్న హస్తంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిలుస్తూ వస్తున్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో తిరుమలాపూర్ గ్రామానికి చెందిన దావూద్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి హైదరాబాదులో మెన్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి 5 లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించడమే కాకుండా, ఆ మంజూరి పత్రాన్ని సోమవారం క్యాంపు కార్యాలయంలో బాధితులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



రక్తం తీసుకో... సాగునీరు ఇవ్వు బిఆర్ఎస్ నాయకులు చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎండిపోతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతన్నలకు నీళ్లు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని.. అడిగితే కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులను కోసి వారి రక్తాన్ని పంటల మీదే చల్లితే పంటలు పండుతాయని రైతులను కించపరిచే విధంగా మాట్లాడడం సీఎం స్థాయికి సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ





లక్ష్మీనరసింహారావు అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వేములవాడ పట్టణములోని చల్మెడ నివాసంలో రేవంత్‌రెడ్డికి రక్తదానం పేరిట శిబిరం ఏర్పాటు చేసి నాయకులతో కలిసి రక్తదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కూడా మంత్రి పదవి కోసం, స్థాయిని మరిచి మాటలు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టడంలో విఫలమవుతున్నారని మండిపడ్డారు. కాలేశ్వరం నీళ్లను వెంటనే రైతన్న పంటపొలాలకు మళ్లించేలా చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. దాదాపు 25 మందికి పైగా రక్తదానం చేసి తమ రక్తం తీసుకోనీ . రైతులకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రామతీర్థపు రాజు, ఏనుగు తిరుపతిరెడ్డి, వెంగళ శ్రీకాంత్ , వాసాల శ్రీనివాస్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్,గూడూరు మధు, కొండ నరసయ్య , అంజద్ పాషా, నీరటి మల్లేశం, రాపల్లి రాంబాబు, రేగుల రాజేశం, జంగిటి సంజీవ్, నిమ్మశేట్టి రాజు, మామిండ్ల కనకయ్య, పెద్దిరాజు, మంత సందీప్, పబ్బ మహేష్, గోసుకుల నరసయ్య, హనుమంతు, ఉమర్, రఫీక్, ప్రేమ్ చారి, దేవరాజు, నాగుల రాము, మిరియాల సంతోష్, సాయి పటేల్,




అసద్, బత్తుల మహేందర్, మండల నాయకులు మల్యాల దేవయ్య, గోపు పరశురాములు, పసుల అంజి,, తదితరులు ఉన్నారు.

మిల్లులో తనిఖీలు ముమ్మరం చేస్తాం

వార్త కథనానికి స్పందన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రైస్ మిల్లులో ఎప్పటికప్పుడు తనిఖీలు ముమ్మరం చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు తెలిపారు. మంగళవారం వార్త దినపత్రికలో ఖి మిల్లులో తనిఖీలేవి..?ఖి అనే శీర్షిక ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాలతో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని బుచ్చిబాబు పేర్కొన్నారు. కోనరావుపేట మండలంలో అన్ని రైస్ మిల్లులో తనిఖీలు చేసి, నివేదికలు సమర్పించాలని వేములవాడ పౌరసరఫరాల శాఖ డివ్యూటీ తహసిల్దారుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని రైస్ మిల్లులలో తనిఖీలు చేపట్టి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. వీరితోపాటు ఎన్ఫోర్స్మెంట్



అధికారులు సైతం మిల్లులో తనిఖీలు చేపట్టాలన్నారు. వాటి నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆదేశించామన్నారు. మిల్లులో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బుచ్చిబాబు హెచ్చరించారు.

కాంగ్రెస్ సంస్థాగత నియామకాల్లో విశ్వకర్మలకు ప్రాధాన్యత ఇవ్వాలి-

ఎండపల్లి ప్రభాతవార్త

క్తాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సంస్థాగత నియామకాల్లో విశ్వకర్మ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని విశ్వకర్మ సంఘం జిల్లా నాయకుడు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి విశ్వకర్మ సామాజిక వర్గం ఎన్నో ఏళ్లుగా విధేయతతో, అంకితభావంతో సేవలు అందిస్తోందన్నారు. పార్టీ కష్టకాలంలోనూ నాయకత్వానికి అండగా నిలిచి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విశ్వకర్మ నాయకులు, కార్యకర్తలు తమ శాయాశక్తులా శ్రమించారని అన్నారు. అయితే, ఇటీవల జరిగిన కొన్ని నియామకాల్లో విశ్వకర్మ సామాజిక వర్గానికి తగిన గుర్తింపు లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నియామకాల్లోనూ విశ్వకర్మలకు సముచిత అవకాశాలు కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు. అదేవిధంగా, మండల కాంగ్రెస్ పార్టీతో పాటు అనుబంధ సంఘాల కార్యవర్గాల నియామకాల్లో కూడా విశ్వకర్మ సామాజిక వర్గానికి జనాభా నిష్పత్తి, పార్టీకి చేసిన సేవ లను పరిగణ నలోకి తీసుకుని తగిన ప్రాతిని ధ్యం కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ బలోపే



తానికి అన్ని వర్గా లకు సమా న అవకాశాలు కల్పిం చడం ద్వా రానే కాం గ్రెస్ మరింత బల పడు తుందని ఆయన అ భి ప్రా య ం పడ్డారు. విశ్వకర్మల సేవలను గుర్తించి, రాబోయే సంస్థాగత నియామకాల్లో వారికి సముచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ విజ్ఞప్తి చేశారు.

సులబ్ కార్మికులకు హక్కులు సౌకర్యాలు అమలు చేయాలి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సులబు కార్మికులకు చట్ట ప్రకారము హక్కులు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర నాయకులు ఏ వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం రామగుండం ఆర్ జి త్రీ జిఎం కార్యాలయంలో పర్సనల్ అధికారి సుదర్శనంకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 కు పైగా మరుగుదొడ్లను సింగరేణి యాజమాన్యం గత 30 సంవత్సరాల క్రితం సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు అప్పగించింది. సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ కార్మికులను నియమించగా ఈ కార్మికులకు గత మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదని అలాగే ఈ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు వర్తించవని మాది స్వచ్ఛంద సంస్థని బుకాయిస్తుందనీ సింగరేణి యాజమాన్యం ఒక్కొక్క సులభ్ కాంప్లెక్స్ కి 25 వేల రూపాయలు చెల్లిస్తే కార్మికులకు 15 వేల రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు అన్ని సులభ్ సంస్థలే వాడుకుంటుందనీ కానీ ఈ కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించడం గానీ ఈఎస్ఐ, ఈపీఎఫ్. తదితర చట్టబద్ధమైన హక్కులు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం గాని, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ వైఫల్యం చెందుతున్నారన్నారు. ఈ కార్మికులకు హాస్పటల్ సౌకర్యం లేకపోవడంతో నిత్యం మరుగుదొడ్లను క్లీన్ చేసే కెమికల్స్ బ్లీచింగ్ పౌడర్, యాసిడ్, ఫినాయిల్. వల్ల అనేక రకాల వృత్తి సంబంధమైన వ్యాధులు వచ్చి చనిపోతున్నారని కావున ఈ కార్మికులకు కనీసం ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ అమలు చేయడం లేదన్నారు. అలాగే సింగరేణి యాజమాన్యం ఇతర కాంట్రాక్ట్ కార్మికులకు చట్టం ప్రకారం 8.33 బోనస్, సీఎం పిఎఫ్ అమలు చేస్తున్నారు కానీ ఈ సులభ్ సంస్థలో పనిచేసే కార్మికులకు మాత్రం అమలు చేయడం లేదని ఇప్పటికైనా సులభ్ సంస్థలో పనిచేసే కర్మ చారి కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్,బోనస్, చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని పర్సనల్ అధికారి సుదర్శనం కు వినతి పత్రంలో కోరారు. అదే విధంగా ఈ నెల 17న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ను ముట్టడించబోతున్నామని, ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సులబ్ కాంప్లెక్స్ కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని

వేములవాడ వార్త

వర్షాల కురవాలని కప్పతల్లి కార్యక్రమం

చందుర్తి / ప్రభాతవార్త



వరుణుడి కరుణ కోసం అన్నదాతలు అల్లాడిపోతున్నారు, వర్షాలు కురవాలని దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తూ .క్రరకు కప్పతల్లిని కట్టి ఊరంతా కలియ దిరిగి ఇంటింటా నీరు పోస్తూ వర్షాలు కురవాలని ఓ ఊరి



గ్రామస్తులు వినూత్న ప్రయత్నం చేశారు. ఇది పాత తరం ఆచారమే అయినా వర్షాలు కురవక అల్లాడుతున్న రైతులు, ప్రజలు వర్షాలు కురవాలని వేడుకుంటూ కప్పతల్లి పై నీరు పోస్తున్న మొక్కులు చెల్లించుకున్న తీరు ఇదీ. చందుర్తి మండలం మల్యాల గ్రామస్తులు, రైతులు క్రరకు కప్పతల్లిని కట్టి చిన్నారులు ఇంటింటా తిరుగుతూ రాగా ప్రతి ఇంటి గుమ్మం ఎదుట కప్పతల్లి పై నీరు పోస్తూ వర్షాలు కురవాలని సాగు చేసిన పంటలు కాపాడాలని వేడుకుంటున్నారు. వర్షాకాలం ఆరంభమై దుక్కులు దున్నిన రైతులు పలు రకాల పంటల సాగుకు అవసరమైన విత్తనాలు విత్తారు. అప్పుడప్పుడు పడిన జల్లులే తప్ప ఓ మోస్తారు వర్షాలు కురిసిన దాఖలాలు లేవు. ఈ కారణంగా దుక్కుల్లో విత్తిన విత్తనాలు మొలకెత్తకపోగా.... కాస్త తడిగా ఉన్న భూముల్లో మొలకెత్తిన మొలకలు వాడిపోవడంతో ఆవేదనలో మునిగిన అన్నదాతలు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. తాము చేసే ప్రయత్నాలు చేస్తే వరుణుడి కరుణతో వర్షాలు కురుస్తాయని నమ్మకంతో క్రరకు కట్టిన కప్పతల్లిని చిన్నారులు కేరింతలు వేస్తూ ఊళ్లోని ఇంటింటా తిప్పారు. గ్రామస్తులు తమ గుమ్మం ఎదుట కప్పతల్లి పై నీరు పోసి వర్షాలు కురవాలని మొక్కుకున్నారు.

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంస పత్రాలు.

ధర్మపురి,ప్రభాతవార్త.



తమ విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ధర్మపురి పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. మాదక ద్రవ్యా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కొద్దిరోజుల క్రితం 1000కి మందికి పైగా విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ఇటీవల చోరీ జరిగిన 24 గంటల్లో చోరీ కేసును చేదించి, చోరీ సొమ్మును రికవరీ చేశారు. అలాగే అంతర్ రాష్ట్ర దొంగల ముఠాకు సంబంధించి ఒడిస్సా రాష్ట్రానికి వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. దాంతో స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి, ఎస్సైలు మహేష్, రవీందర్, పోలీస్ సిబ్బంది సంజీవ్, ఆరిఫ్, కిరణ్,రణధీర్ లకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.



విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మంథని రూరల్ ప్రభాతవార్త:

అక్రమ సంబంధాలతో తమ ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ అన్నారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున తనతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు బందల రాజ్ కుమార్ ను పోలీసులు అక్రమ అరెస్టు చేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను జిల్లావ్యాప్తంగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యారంగ సమస్యలు



పరిష్కరించకుండా ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు ఇవ్వలేదని పాఠ్యపుస్తకాలు కూడా సరిపడా ఇవ్వకుండా ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూస్తుందన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని విద్యార్థులకు రావలసినటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు రాక ప్రైవేట్ కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనతోనే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు

గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి సమావేశం

రామగిరి ప్రభాతవార్త



రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో బి.ఎస్4, బి.ఎస్6 యంత్రాల ఇంజన్ల కోసం స్కాన్ టూల్ (పరికరము) కొనుగోలు చేయడం, ఓసిపి1 సైట్ ఆఫీస్ నుండి సైలో బంకర్ వరకు ఫెన్సింగ్ అలాగే సిహెచ్పి చెక్ పోస్ట్ సైట్ ఆఫీస్ వరకు రోడ్డును నిర్మించడం, షావల్, డ్రిల్ యంత్రాల పరికరాలను అందుబాటులో ఉంచడం, గనిలో డ్రిల్ బిట్లను అందుబాటులో ఉంచడం, రీ5, రీ6 యంత్రాలకు బుషెస్, బేరింగ్స్, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచడం, టాటా హిటాచి షావల్ కు సింగ్ లాక్ అమర్చడం, సెంటినరీ కాలనీలోని జోన్ 2 క్వార్టర్లకి పడమర నుండి ఒక రోడ్డు వేయడం, పబ్లిక్ హియరింగ్ లో అలాట్ అయిన ఓపెన్ జిమ్ము లను వివిధ ప్రదేశాలలో అమర్చడం, తెలంగాణ చౌరస్తాలో మరుగుదొడ్లు లను నిర్మించడం, సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో దసరా ఉత్సవాలను కంపెనీ నిర్వహించాలని, పబ్లిక్ పార్క్ లో పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలను అమర్చడం, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లోని సర్ఫేస్ ఫ్యాన్ చుట్టూ ఫెన్సింగ్ వేయడం, ఆపరేటర్ కు రూమ్ ఏర్పాటు చేయడం, సర్ఫేస్ సబ్ స్టేషన్ ఫిల్టర్ బెడ్ ఫ్యాన్ కు సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రామ్ చందర్, డి.తిరుపతి రావు, విజయ రాఘవ, బి.క్రాంతి కుమార్, ఏరియా ఎస్వోటుజిఎంలు రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫ్యాటింగ్, సిహెచ్పి డిజియం కాశీ విశ్వేశ్వరరావు, సివిల్ డిజియం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్లు జ్ఞాన సంబందన్, ప్రకాష్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దిన్, డివై పిఎం వంశీదర్, ఐఈ ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భూముల సర్వే పై రైతులకు అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:



భూముల సర్వే రీ సర్వే పైన రైతులకు వ్యూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. మంగళవారం అంగులూరు శివారు భూముల కు సంబంధించి మల్లెపల్లి గ్రామపంచాయతీ లో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ అధ్యక్షతన భూముల రీసర్వేపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు ఆర్.డి.ఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూముల సర్వే ప్రక్రియపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామ రికార్డుల ఆధునీకరణకు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి రైతులందరూ సర్వే సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సర్వేయర్ ఉపసర్పంచ్ ఎరుకల రాజమల్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై శిక్షణకు ఎంపికైన దుబ్బపల్లి సర్పంచ్

మంథని రూరల్ ప్రభాతవార్త:




గ్రామసభ నిర్వహణ, పంచాయతీలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన నిమిత్తం శిక్షణ కార్యక్రమానికి దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఎంపికయ్యారు. ఆమె ఎంపికైనట్లు పంచాయతీరాజ్ శాఖ నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పెద్దపెల్లి జిల్లా నుండి ఇద్దరు మహిళా సర్పంచులు మాత్రమే శిక్షణ కార్యక్రమానికి ఎంపికయ్యారు. అందులో దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు, మరొకరు బ్రాహ్మణపల్లి సర్పంచ్ మేకల రోజా రాణి శిక్షణ కార్యక్రమానికి ఎంపికయ్యారు. మంథని మండలం నుంచి కృష్ణవేణి నరేష్ రావు ఎంపిక కావడం పట్ల మండల సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రజలకు సర్పంచ్ కృష్ణవేణి నరేష్ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రచ్చపల్లి ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ స్టక్టర్ ను నియమించండి

మంథని ప్రభాతవార్త:

మంథని మండలం రచ్చ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ స్టక్టర్ పోస్టులో సీనియారిటీ ప్రకారం ఉపాధ్యాయిని నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ పోస్ట్ కు గ్రామం నుండి ఎంపికైన వ్యక్తి వివిధ కారణాల రీత్యా రాజీనామా చేయడంతో సీనియారిటి లిస్టులో ఉన్న రెండవ వ్యక్తి శనిగరపు కోమలకి ఇవ్వాలని వారు కోరారు. విద్యాశాఖ అధికారులు కోమలకు నియామక ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం సీనియారిటీని ప్రామాణికంగా తీసుకొని కోమలకు ఇన్స్ స్టక్టర్ ఉద్యోగాన్ని ఇవ్వాలని గ్రామస్తులు విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు. ..జిల్లా విద్యా అధికారికి నివేదించాం .. ఎంఈఓ లక్ష్మి మండ లంలోని రచ్చపల్లి గ్రామ ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ స్టక్టర్ పోస్ట్ కు ఎంపికైన వ్యక్తి అనివార్య కారణాలతో రాజీనామా చేయడంతో ఆ పోస్టు ఖాళీగా ఉందని శిక్షణ పొందిన వారిని ఎంపిక చేయడానికి సీనియార్టీ ప్రకారం కేటాయించాలని తాము జిల్లా విద్యాధికారికి నివేదించామని ఎంఈఓ దాసరి లక్ష్మీ తెలిపారు. ఇంకా ఎవరిని అధికారులు నియమించలేదని త్వరలో అధికారుల నుండి ఉత్తర్వులు వస్తాయని ఆమె తెలిపారు.

మంథని వార్త



మంథని లో సింగరేణి మెడికల్, మైనింగ్ కళాశాలలు మంజూరు చేయండి

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రాంతానికి సింగరేణి అనుబంధం మెడికల్ కళాశాల, మైనింగ్ కళాశాల మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంగళవారం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. మంథని నియోజకవర్గం తాడిచర్ల కు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన బొగ్గు గని ప్రాంతాన్ని సందర్శించడానికి వచ్చిన కేంద్రమంత్రికి ఆయన మంగళవారం వినతిపత్రం అందించారు. ఓసిపి, ఆర్జి2, ఆర్జి3, ఓసిపి2 వంటి సింగరేణి గనులకు ఆనుకొని మంథని ప్రాంతం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఇక్కడ విద్యార్థులకు యువతకు, సరైన విద్య అవకాశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజీ, మైనింగ్ కాలేజ్ మంజూరు చేయాలని సునీల్ రెడ్డి ప్రత్యేకంగా మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నుల పంపిణీ




మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి తల్లి చిదురాల సుగుణమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూల సరోజన పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ,"మా తల్లి గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్కులు పంచడం ఎంతో సంతోషంగా ఉంది. నేను కూడా ఇదే పాఠశాలలో చదివాను. ఇదే మా సొంత ఊరు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, భవిష్యత్తు లభిస్తాయి. పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థులకు సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య, వార్డు మెంబర్ కావటి సందీప్, సుగుణమ్మ గారి కుమారులు చిదురాల రమేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బంధువు వేణుగోపాల్ రెడ్డి, విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్, లోకేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఇన్చార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకన్న, రాధిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

జీవన్ రెడ్డి యూటర్న్‌కు కాళేశ్వరం సాక్ష్యం. బీఆర్ఎస్‌లో చేరగానే మాట మార్చారు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై తీవ్ర విమర్శలు చేసి, ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత అదే ప్రాజెక్టును గొప్పదిగా కొనియాడడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని జగిత్యాల జిల్లా డీసీసీ కార్యదర్శి తడగొండ విజయ్ కుమార్ విమర్శించారు.ఆయన మాట్లాడుతూ, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్‌కు ఏటీఎం ఆవినీతి ప్రాజెక్టు గా అభివర్ణించిన జీవన్ రెడ్డి, ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పూర్తిగా భిన్నమైన వైఖరి అవలంబించడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు. పార్టీ మారగానే గతంలో చేసిన ఆరోపణలను విస్మరించి, అదే ప్రాజెక్టును సమర్థించడం రాజకీయ స్వార్థానికి నిదర్శనమని పేర్కొన్నారు.లక్ష కోట్లకు పైగా ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం నాణ్యత లోపాలకు నిదర్శనమని, దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులదేనని అన్నారు. ప్రజలు నిజానిజాలను గమనిస్తున్నారని, మాటలు మార్చే నాయకులను ఇక నమ్మే పరిస్థితిలో లేరని విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగు తో పోల్చారని, ఇప్పుడు అదే ప్రాజెక్టును గొప్పదిగా చెప్పడం ప్రజలను అయోమయానికి గురి చేస్తోందన్నారు.1963లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీరాంసాగర్ (ఎస్ఆర్ఎస్పీ) ప్రాజెక్టు ఇప్పటికీ ఉత్తర తెలంగాణలో లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తూ దృఢంగా నిలిచి ఉందని తెలిపారు. అలాగే స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి, కాలువల ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని మళ్లించేలా సుమారు రూ.3 వేల కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందించారని గుర్తు చేశారు.అయితే



బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైనింగ్ పేరుతో తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చి, మొదట రూ.40 వేల కోట్లుగా ప్రకటించి, చివరకు లక్ష కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు చేసిందని ఆరోపించారు.తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాలే తప్ప రాజకీయ అవకాశవాదంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని విజయ్ కుమార్ సూచించారు.

సమాచార కమీషన్ ముందు హాజరు- పదిరోజుల గడువు కోరిన డిపివో

విచారణకు గైర్హాజరైన కలెక్టరేట్ అధికారులు

బుగ్గారం ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ముందు జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ మంగళ వారం కేసుల విచారణకు హాజరయ్యారని పిర్యాదు దారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు. మంగళ వారం ఆయన పత్రికా విలేఖరులకు ఒక ప్రకటన జారీ చేశారు. సమాచార కమీషన్ ముందు హాజరైన డిపివో ఈ పిర్యాదుల విషయమే తనకు తెలియదని తప్పించుకునే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. పిర్యాదులు చదివి వినిపించి ఇంత కాలంగా ఒక జిల్లా అధికారిగా మీరు చేస్తున్నదేమిటని సమాచార కమీషన్ చీవాట్లు పెట్టినట్లు చుక్క గంగారెడ్డి ఆ ప్రకటనలో ఆరోపించారు. ఈ పిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకొని సమాచారం ఇస్తానని, తమరికి కూడా తెలియజేస్తానని తనకు ఒక పది రోజులు గడువు ఇవ్వాలని సమాచార కమీషన్ ను జగిత్యాల డిపివో చీకోటి మదన్ మోహన్ వేడుకున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. మరో కేసులో ప్రజా సమాచార అధికారిగా బుగ్గారం ఎంపీవో వచ్చారని కమీషన్ కు డిపివో చెప్పే ప్రయత్నం చేయగా అతనికి సంబంధం లేదని చుక్క గంగారెడ్డి వివరణ ఇచ్చినట్లు తెలిపారు. మంగళ వారం జరిగి నవిచారణకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అధికారులు కూడా హాజరు కావాల్సి ఉండగా వారు గైర్హాజరయ్యారు. వారికి షోకాజ్ నోటీసులు తప్పవని సమాచార కమీషన్ పి.వి.శ్రీనివాస్ రావు తేల్చి చెప్పినట్లు ఆయన వివరించారు. కాగా ఈ విచారణకు, ఈ కేసులకు సంబంధం లేని ఉద్యోగస్తులైన బుగ్గారం ఎంపీవో బింగి సురేష్, బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి యం. ఎ. అక్బర్ లను కూడా జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ వెంటేసుకుని రావడం జరిగిందని చుక్క గంగారెడ్డి ఆ ప్రకటనలో ఆరోపించారు. అనవసరంగా వారిని వెంటేసుకొచ్చి ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో వారి విధులను దుర్వినియోగం చేయించారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఇట్టి విషయంలో కూడా జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు చుక్క గంగారెడ్డి తెలిపారు.

గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం: మంత్రి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి,ప్రభాతవార్త.

వచ్చే సంవత్సరం నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను అత్యంత భైభంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పుష్కరాల కోసం చేపట్టనున్న ఏర్పాట్లలో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరాన ఉన్న పుష్కర ఘాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పుష్కరాల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు అర్థం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధి కోసం తొలి



విడతలో రూ.117 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని, ధర్మపురి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. పుష్కరాల కోసం లక్షలాదిమంది భక్తులు క్షేత్రానికి తరలివస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, వెల్గటూర్ మండల్ లోని కోటిలింగాల దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా రూ.50 కోట్ల నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. అంతకుముందు ధర్మపురి శ్రీ



లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆర్డిఓ మధుసూదన్, మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి,స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ ఎం పి, పిఎంపి జోనల్ ఉపాధ్యక్షులుగా వీరాచారి

ముత్తారం, ప్రభాతవార్త:

జిల్లా ఆర్ ఎం పి అండ్ పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ జోనల్ ఉపాధ్యక్షులుగా ముత్తారానికి చెందిన కశ్వోజ్వల వీరాచారి ఎన్నికయ్యారు. కెవి చారి మంథని డివిజన్ అధ్యక్షునిగా పని చేస్తున్నారు. తనను జోనల్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానని, ఆర్ ఎం పి అండ్ పి ఎం పి సంఘం నియమ, నిబంధనల ప్రకారం ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

మంథని రూరల్ ప్రభాతవార్త:

అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ అన్నారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున తనతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు బందల రాజ్ కుమార్ ను పోలీసులు అక్రమ అరెస్టు చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు ఇవ్వలేదని పాఠ్యపుస్తకాలు కూడా సరిపడా ఇవ్వకుండా ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూస్తుందన్నారు.

ధర్మపురి వార్త

వైన్స్ షాప్ వద్ద ఇష్టారాజ్యంగా సిట్టింగ్‌లు వాహనదారుల అవస్థలు



ఎండపల్లి,ప్రభాత వార్త

ఎండపల్లి మండల కేంద్రంలోని ఓ వైన్స్ షాప్ వద్ద ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన సిట్టింగ్‌లు, రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాల అక్రమ పార్కింగ్‌తో జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఇదే ప్రాంతంలో రెండు, మూడు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం కూడా సంభవించిందని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న సిట్టింగ్‌లు, షాపులను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎక్సైజ్, పోలీసు శాఖలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ సిట్టింగ్‌లు, రహదారిపై అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దిలీప్‌కు ఘన సన్మానం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా నియమితులైన చిర్ర దిలీప్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న మాట్లాడుతూ, చిర్ర దిలీప్‌ను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించడం పార్టీ సీనియార్టీకి, ఆయన చేసిన సేవలకు దక్కిన గుర్తింపు అని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేసి జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్ యాదవ్, సర్పంచులు ములకల శిరీషశ్రీనివాస్, బెక్కం గంగారం, మార్కెట్ డైరెక్టర్ కట్ట లక్ష్మణరావు, కాంగ్రెస్ నాయకులు గాజెంగి సత్తయ్య, నక్క విజయ్, కిష్టంపేట రమేష్ రెడ్డి, కోట శేఖర్, సత్తయ్య,చెవులమద్ది మల్లేశం, గౌతం రాజ్ తదితరులు పాల్గొని చిర్ర దిలీప్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగిరెడ్డిపల్లె లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ లొనీ సింగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులను సర్పంచ్ తాండ్ర యమున శ్రీనివాస్ ప్రారంభించారు. మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేసిన నిధులతో గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి మిట్ట రాజయ్య ఇంటి వరకు 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామస్తుల ప్రక్షాళన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో డీఆర్డీఏదే కీలకపాత్ర

రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



గ్రామీణాభివృద్ధి, పేద కుటుంబాల సంక్షేమం, మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) కీలక భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్డీఏ అధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. పెన్షన్లు, బివిజి రామ్ జీ ఉపాధి హామీ పథకం పనులు, ప్లాంటేషన్, స్వచ్ఛ భారత్ మిషన్, బ్యాంకు లింకేజీ, పెన్షన్ల మ్యాపింగ్, హెచ్ఆర్ విభాగం పనితీరు, శ్రీనిధి కార్యకలాపాలు, మహిళా సంఘాల బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధిలో డీఆర్డీఏ పాత్ర ఎంతో కీలకమని, పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సంస్థ ప్రధాన ధ్యేయంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి కర్తవ్యనిష్ఠతో పనిచేస్తూ కార్యాలయాన్ని ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని సూచించారు. ఏ అంశంలోనూ నిరక్ష్యాన్లికి తావివ్వకుండా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ పనితీరును మరింత అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులు డీఆర్డీఏ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళల ఆర్థిక అభ్యున్నతికి బ్యాంకు లింకేజీలు, ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బి వి జి రామ్ జి పనులను గ్రామాల అభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ గీత, డీఆర్డీఏ కార్యాలయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

గడ్చిరోలి దండకారణ్యంలో మావోయిస్టుల బ్యానర్లు, కరపత్రాలు కలకలం

- రంగంలోకి దిగిన భద్రతా బలగాలు

- చత్తీస్‌ఘడ్, తెలంగాణలో అలర్ట్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ప్రజాస్వామ్య రాజ్యాధికారం ముందు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న



మావోయిస్టుల పంతాన్ని దేశంలోని కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు రెండు సంవత్సరాల పాటు ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని భౌతికంగా అనేక విధాలుగా నిర్వీర్యం చేసి 2026 మార్చి 31తో మావోయిస్టు రహిత భారత్ అని ప్రకటించినప్పటికి, 3 నెలల వ్యవధిలోనే మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ ఆశోక్ పేరిట మైనింగ్ ప్రాజెక్ట్ లను అడ్డుకోవాలంటూ బ్యానర్లు, కరపత్రాల ద్వారా మంగళవారం రాత్రి గడ్చిరౌలి జిల్లా ఏటపల్లి తాలుకా, జువేలి, పిప్లి, బుర్గితో పాటు పలు గ్రామాలలో కరపత్రాలు, బ్యానర్లు దర్శనం ఇవ్వడం ఒక్కసారిగా కలకలం రేపింది. ఈ సంవత్సరం మార్చి 31తో ఆపరేషన్ ఖగార్ - 2 పేరుతో గడువు ముగిసినప్పటికి దేశంలోని పలు రాష్ట్రాల పరిధీలో చత్తీస్‌ఘఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలోని దండకారణ్యంలో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇక భారత్ లో మావోయిస్టు రహిత దేశంగా మారిందనుకుంటున్న తరుణంలో దండకారణ్యంలోని పరిసర ఆదివాస గూడెలంలలో బ్యానర్లు, కరపత్రాలు దర్శనం ఇవ్వడం మావోయిస్టు మూలాలు ఇంకా సజీవంగానే ఉన్నట్లు భావిస్తున్నారు. ఇప్పటికి గడిచిన 3 నెలలలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా దండకారణ్యంలోని ప్రాంతంలో పోలీస్ భద్రతా బలగాలు ఇప్పటికే పలు డప్పులు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు వెల్లడించాయి. ఈ తరుణంలో మావోయిస్టు పార్టీ పూర్తిగా అంతర్ధానం అయిపోయిందని భావించిన సమయంలో ఆశోక్ పేరిట లేఖలు, బ్యానర్లు, కరపత్రాలు దర్శనం ఇవ్వడం మళ్ళీ కథ మొదటికి వచ్చినట్లుగా మేధావి వర్గాలు భావిస్తున్నాయి. కరపత్రాలలో ఆ ప్రాంతంలో కొత్తగా ప్రారంభించున్న మైనింగ్, ఇనుప ఖనిజాలను తీసుకేళ్ళేందుకు బహుళ జాతి కంపెనీలు రంగంలోని దిగినట్లు, వాటిని అడ్డుకునేందుకు ఆ ప్రాంత ప్రజానీకం వారికి వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలని అశోక్ పేరునా వెలువడిన లేఖలో పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ గనులు, దీనికి తోడు కొత్తగా ఇనుప ఖనిజాలను వెలికితీసే ప్రాజెక్టులు నిలిపివేయాలని అశోక్ కరపత్రాలలో డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు, మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు కంపెనీల చర్యలను వ్యతిరేకించాలని కరపత్రంలో పేర్కొన్నారు. మావోయిస్టుల పేరిట వెలిసిన ఈ లేఖల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి నది తీరం అవతలి వైపు గడ్చిరోలి జిల్లా చీర్లవంచ ఉండడంతో చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో కేంద్ర పోలీస్ బలగాలు మంగళవారం ఉదయం నుండి కూంబింగ్ ముమ్మరం చేశాయి. తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా పోలీస్ యంత్రాంగాన్ని ఒక్కసారిగా అలర్ట్ చేశారు. ఇదిలా ఉండగా దండకారణ్యంలో 50 సంవత్సరాల పైబడి అనేక రాష్ట్రాల పరిధీలో ఉన్న ముఖ్య క్యాడర్ అనేక మంది చనిపోగా వేల సంఖ్యలో ప్రభుత్వాలకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తున్నారు. నాయకులంతా జనజీవన స్రవంతిలో కలిసి జీవిస్తుండగా గడ్చిరోలి దండకారణ్యంలో మైనింగ్, ఇనుప ఖనిజాల కంపెనీల తవ్వకాన్ని అడ్డుకోవాలని ఆశోక్ పేరిట పిలుపునివ్వడం, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలను మరోమారు ఆలోచనలలోకి పడేసింది. ఈ లేఖలను విడుదల చేయడం వెనుక మావోయిస్టు పార్టీకి చెందిన వారే ఉన్నారా...?? లేక నకిలీలు ఎవరైనా పుట్టుకొచ్చారా...?? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనప్పటికి 2024 ఆపరేషన్ ఖగార్ ప్రారంభం అయ్యేనాటికి దేశంలోని 16 రాష్ట్రాల పరిధీలో సుమారు 16వేల మంది మావోయిస్టులు దండకారణ్యంలో ఉన్నట్లు అప్పటి పాలకవర్గాలకు ఇంటలీజెన్స్ వర్గాలు సమాచారం అందించాయి. భద్రతా బలగాల పోలీస్ గాలింపు చర్యలు తట్టుకోలేక దండకారణ్యం నుండి జనారణ్యంలోకి వచ్చిన మావోయిస్టులు అందరూ ప్రభుత్వ, పోలీసులు ముందు లొంగిపోయారా....?? మరి కొంత మంది వేరే రూపంలో ఉండిపోయారా...?? అన్న అనుమానాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికి దక్షిణ భారతంలో మరోమారు మావోయిస్టుల కదలికలు ప్రభుత్వాల దృష్టికి రావడంతో పలు రాష్ట్రాల పరిధీలో మరింత కట్టుదిట్టమైన చర్యలకు పోలీస్ వర్గాలు స్వీకారం చుట్టాయి.

అల్ఫోర్స్ విద్యార్థినికి బంగారు పతకం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందిం చడంతో సమాజంలో ఉత్తమ స్థానాలను కైవసం చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ లోపాఠశాల చెందినటువంటి విద్యార్థినికి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో బంగారు పతకం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు వివిధ అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా వాటి పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడంలో ఎస్ఐపి వారు సఫలీకృతులు అయినారని తెలిపారు. ఎన్నో కార్యక్రమాల నిర్వహణతో వారు నేటికి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉన్నారని చెప్పారు..పాఠశాల చెందినటువంటి ఈ.అన్విత, 8వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం ట్రోఫీ గెలుచుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

డీఈవోగా చైతన్య జైనీ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారిగా చైతన్య జైనీ తిరిగి నియమితులయ్యారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు మంగళవారం జారీ చేశారు. ఇప్పటివరకు కరీంనగర్ డిఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించిన ఎన్. ప్రశాంత్ రెడ్డిని ఆ బాధ్యతల నుండి తప్పిస్తూ, ఖమ్మం జిల్లాలో ఉన్న చైతన్య జైనీని ఆమె పాత పోస్టు అయిన కరీంనగర్ డీఈవోగా వెంటనే రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ఆమె వెంటనే బాధ్యతలు స్వీకరించి, ఆ విషయాన్ని తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పారదర్శకంగా భూ హద్దుల నిర్ధారణ, రికార్డుల నవీకరణ

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా చేపడుతున్న భూ రీసర్వే కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు, రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో తొలి విడత కింద ధర్మారం మండలం పైడిచింతలపల్లి, పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, సుల్తానాబాద్ మండలం రెబ్బలదేవ్‌పల్లి, రామగిరి మండలం పన్నూర్, మంథని మండలం మల్లాపల్లి గ్రామాల్లో భూ రీసర్వే పనులు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇప్పటికే సరిహద్దుల నిర్ధారణ పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం గ్రామకంఠం సర్వే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సర్వే చేపట్టే ముందు తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, భూ యజమానులకు అవగాహన కల్పించిన అనంతరమే ముందుకు వెళ్తున్నామని వివరించారు. బుధవారం నుంచి రెండో విడత కింద అంతర్గాం మండలం సోమనపల్లి, ఎలిగేడు మండలం లోకపేట, పెద్దపల్లి మండలం రంగంపల్లి, పాలకుర్తి మండలం గూడిపల్లి, శ్రీరాంపూర్ మండలం మంగపేట, ఓదెల మండలం గూడెం, మంథని మండలం అంగళూరు, ముత్తారం మండలం శుక్రవారంపేట గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ గ్రామాల్లో మంగళవారమే గ్రామసభలు నిర్వహించి విధివిధానాలపై అవగాహన కల్పించామన్నారు. సర్వే అండ్ బౌండరీస్ చట్టం 1923 నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూ రీసర్వే ద్వారా రికార్డుల నవీకరణ జరిగి వివాదాలు తొలగిపోతాయని, రైతులు తమ పత్రాలతో అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కాలువలు ఇలా నీరు పారేది ఎలా!

మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు

ఉపాధి హామీ పనుల్లో తొలగించాలని రైతుల ఆందోళన

ప్రభాతవార్త కొనరావుపేట

కొనరావుపేట మండలంనిమ్మపల్లి, గ్రామంలోని మూలవాగు కాలువల్లో పిచ్చిమొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగిపోవడంతో నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ఆలస్యమైన నేపథ్యంలో కాలువలను వెంటనే శుభ్రం చేసి ఉపాధి హామీ పనుల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో చెరువులు, బావులు అడుగంటాయి. ప్రభుత్వం నీళ్లు వదిలినా కాలువల్లో పెరిగిన పిచ్చిమొక్కల వల్ల పొలాలకు నీరు అందడం లేదు. దీంతో ఇప్పటికే వేసిన వరి నారులు, పత్తి మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది. కాలువలు పూడుకుపోయి పూర్తిగా మూసుకుపోయాయి. ట్రాక్టర్ పెట్టి తీయాలంటే ఖర్చు ఎక్కువ. ప్రభుత్వమే ఉపాధి హామీ ద్వారా కూలీలతో శుభ్రం చేయించాలి“ రైతులు కోరుతున్నారు

ఉపాధి హామీలో చేర్చాలని వినతి

కాలువల పూడిక తీత, పిచ్చిమొక్కల తొలగింపు పనులను వెంటనే ఉపాధి హామీ పథకంలో చేర్చి గ్రామంలోని నిరుపేద కూలీలకు పని కల్పించాలని రైతులు, కూలీలు సంయుక్తంగా కోరుతున్నారు. దీనివల్ల రెండు పనులు అవుతాయని వారు అంటున్నారు.విషయం తెలుసుకున్న మండల అధికారులు త్వరలో సర్వే చేసి ఎస్టిమేట్ తయారు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాలు వచ్చేలోపు కాలువలను సిద్ధం చేయకపోతే రాబోయే సీజన్‌కు కూడా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు

ఉపాధి హామీలో కాలువలు పుడక తీయాలి

మూలవాగు మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి ఉపాధి హామీ పనులతో కాలువలు శుభ్రం చేయాలని గతంలో అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని వర్షాలు లేక రైతులు కొద్దిపాటి నీళ్లతో సేద్యం చేద్దామని చేస్తున్నారని వెంటనే కాలువలు మరమ్మత్తు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు



మృతుని కుటుంబానికి బియ్యం సహాయం



నల్లబెల్లి, జులై 14, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన గువ్వాటి నరేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో దుగ్గొండి మండలం నాచనపల్లి గ్రామానికి చెందిన మటన్ షాప్ యజమాని ఎల్లాపుల కుమార్ 25 కిలోల బియ్యాన్ని మృతుడి కుటుంబానికి మంగళవారం అందజేశారు ముందుగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించారు. భవిష్యత్తులో ఈ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇవ్వడంతో పాటు వారికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజు, గోపాలరావు, రాధాకృష్ణ,మునిశ్వర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

దుగ్గొండి, జులై 14, ప్రభాతవార్త

మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడెం విద్యాసాగర్ అన్నారు. మండలంలోని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు మాజీ సర్పంచ్‌ల బృందం సీఎంను కలిసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదన్నారు. తిమ్మంపేట, గోపాలపురం, తొగర్రాయి మాజీ సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, నీలం పైడయ్య, ఓడేటి తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి, సర్పంచ్‌లను ఇంటి వద్దనే అరెస్టు చేశారన్నారు. ఇలా అరెస్టు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. వ్యక్తిగత పూచిపై వదిలిపెట్టాలన్నారు.

పూనాటికి మాతృ వియోగం

తల్లాడ జులై 14: ప్రభాతవార్త



హనుమకొండ ఏసీ పి పూనాటి నరసింహారావు పి ఆర్ టి యు జిల్లా నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు ల మాతృమూర్తి పూనాటి రుక్మిణమ్మ 83 మంగళవారం మృతి చెందారు ఆసుపత్రిలో వైద్య చికిత్స జరుగుతుండగా గుండెపోటుతో మృతి చెందారు మల్లవరం గ్రామానికి చెందిన రుక్మిణమ్మ సాధారణ ప్రజలతో ఎంతో సౌమ్యంగా ఉండేవారు ఆమెకు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు ఆమె మరణ వార్త తెలియ గాని జిల్లా పిఆర్టియు మాజీ అధ్యక్షుడు యలమర్తి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర తెలంగాణ మలిదశ నాయకుడు డి ఆర్ కే రాజు పూనాటి పిచ్చయ్య మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు బుధవారం ఉదయం ఖమ్మంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు

.దయానందును కలిసిన సర్పంచ్ గుర్రం..

తల్లాడ జులై 14 ;ప్రభాతవార్త



పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానందును కలిశారు ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో కలిసి ఖరీఫ్ సీజన్లో రైతులకు కావలసిన సాగునీటిని విడుదల చేయాలని తద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు అలాగే ఎమ్మెల్యే కోటా నుండి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు గుర్రం వెంట బు ష్ నాగేశ్వరావు నాన్నయ్య కృష్ణ కాంత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పురస్కారాలు పంపిణీ



మంథని ప్రభాతవార్త:

శ్రీ సీతారామ సేవా సదన్ కార్యాలయంలో విద్యార్థులకు పురస్కారాలు, గురువందన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మొత్తం రూ 80 వేల విలువగల ఉపకార వేతనాలు అందజేశారు. ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రూ. లక్ష రూపాయలు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సర్వేజన సుఖినోభవంతు అనే సేవ స్ఫూర్తితో విద్యార్థులకు విద్యలు ప్రోత్సాహం అందించడమే తమ సంస్థ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు నారాయణ గురుజీ, రాఘవేంద్రచార్య, సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, సుబ్బారావు, మట్ట కాశం, అలిపిరి మహేష్, శ్రీ సీతారామ సేవ సదన్ కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి సాంబశివరావు, ఆర్థిక సలహాదారు హరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌ల పంపిణీ



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలో రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జక్కుల సతీష్ స్మారకార్థం ఉచితంగా బ్యాగ్ ల పంపిణి చేశారు. రత్నాపూర్ కు చెందిన సతీష్ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. 2010ప్ సంవత్సరం కు చెందిన సతీష్ క్లాస్ మేట్స్ పలువురు విరాళాలు సేకరించి రూ.12వేల విలువ గల 40 బ్యాగ్ లను విద్యార్థులకు అందించారు. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మాట్లాడుతూ ఒక మంచి మిత్రున్ని కోల్పోయామని తోటి మిత్రులకు బాధగా ఉన్న, ఆయన స్మారకార్థం బ్యాగ్ లు పంపిణి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మారేపల్లి ఈశ్వరి, ఉపాధ్యాయులు బొడ్డు సతీష్, సతీష్ సహోదరులు జక్కుల శ్రీనివాస్, అమ్ముల ఐశ్వర్యశ్రీకాంత్, తోటి క్లాస్ మేట్స్ పాల్గొన్నారు.

విద్యార్థులతో చెలాగాటం వద్దు

జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :



జాతీయ బీసీసంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో మంగళవారం నిర్వహించిన సత్యాగ్రహదీక్షలో తెలంగాణ రాష్ట్ర బీసీసంక్షేమ యువజనసంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పండుగ హరీష్ ముదిరాజ్ పాల్గొన్నారు. రూ.8వేలకోట్ల ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వథకాన్ని పాతవిధానంలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాలు చెలగాటమాడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, వివిధ కులసం ఘాల రాష్ట్ర నాయకులు, విద్యార్థి, యువజనసంఘాల ప్రతినిధులు, భారీసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.,

ఆదివారంపేట రైతులకు విద్యుత్ మీటర్ల అనుమతి ఇవ్వాలి

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని ఆదివారంపేట శివారు రైతులకు బోరుబావుల విద్యుత్ కనెక్షన్ల కోసం మీటర్లు మంజూరు చేసే విషయంలో సింగరేణి ఎఫెక్టెడ్ గ్రామ నిబంధనలను తొలగించాలని కోరుతూ రామగిరి తహసీల్దార్ పర్ణంది సుమన్ కు మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్



మంగళవారం వినతిపత్రం అందజేశారు. రాజాపూర్ గ్రామ భూములను సింగరేణి సంస్థ అవసరాల కోసం స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, డీ-83 కాలువ అవతల ఉన్న ఆదివారంపేట రైతుల ఎస్సీ భూములకు సింగరేణి ఎఫెక్టెడ్ నిబంధనలు వర్తింపజేయడం వల్ల విద్యుత్ మీటర్ల అనుమతులు నిలిచిపోతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆ నిబంధనలను తొలగించి రైతులకు డీడీలు తీసుకుని బోరుబావులకు విద్యుత్ మీటర్ల అనుమతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో చింతల శ్రీనివాస్ రెడ్డి, కన్నూరి అంకుష్, కన్నూరి దుర్గయ్య, కన్నూరి శంకరయ్య, కన్నూరి రాజయ్య, కన్నూరి ఓదెలు, ఇల్లెందుల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న గణన ఫారాల ఆన్‌లైన్ ప్రక్రియ



జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :

జనగామ లోని 17వవార్డులో చురుగ్గా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గణన ఫారాల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుంది. వార్డులోని వెంకన్నకుంటలోని కమ్యూనిటీహాల్‌లో బీఎల్ఓ జయ, ఆర్పీ బూరెడ్డి మంజులతో కలిసి ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలు అందించడంతోపాటు వారికి ఫారాలు ఎలా పూరించాలి అనే దానిపట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఫారాలు తీసుకున్న ఓటర్లు త్వరితగతిన ఫారాలు అన్ని వివరాలతో పూరించి ఫారాలను త్వరితగతిన అందించాలని వారు కోరారు. ఇప్పటివరకు వార్డులోని 1305ఓటర్లకు గాను 500లకు పైగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయినట్లు బీఎల్ఓ జయ తెలిపారు. కార్యక్రమంలో కందుల రమాదేవి, గుండె యాదగిరి పాల్గొన్నారు.

దేవాదుల జలాలు జిల్లాకు విడుదల చేయాలి



బచ్చన్నపేట, జూలై 14 ప్రభాతవార్త :

దేవాదుల ఎత్తిపోతల పథకంద్వారా గోదావరి జలాలను లిఫ్టింగ్‌చేసి జనగామ జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపేలా కొడవటూరు గ్రామపంచాయతీ తీర్మానం చేసి రాష్ట్రప్రభుత్వం, జిల్లా కలెక్టర్, నీటి పారుదలశాఖ అధికారులకు పంపించాలని తెలంగాణ రైతుసంఘం మండల ఉపాధ్యక్షుడు మిన్నలాపురం ఎల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ రైతులకు విజ్ఞప్తి చేశారు. సరిపడా వర్షాలులేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు, పశువులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వెంటనే దేవాదుల జలాలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, రసూల్, సిద్దయ్య, మిన్నలాపురం బాలనర్సయ్య పాల్గొన్నారు.

పోలీసుల వేధింపులు తాళలేక యువకుడి ఆత్మహత్యాయత్నం?

కొత్తగూడెం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స

న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

కొత్తగూడెం క్రైమ్, జూలై 14 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలం బస్తీలో పోలీసుల వేధింపులు, పొరుగువారితో జరిగిన వివాదం నేపథ్యంలో ఓ యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం అతడు కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి బోడా భీముడు తెలిపిన వివరాల ప్రకారం.. తమ ఇంటి పక్కన నివసించే వ్యక్తులు గతంలో వాస్తు కారణంగా కొంత స్థలాన్ని వదిలి ప్రహరీ గోడ నిర్మించుకున్నారని తెలిపారు. ఇటీవల ఆ ఖాళీ స్థలంలో మొక్కలు నాటుతుండగా, అవి పెరిగితే తమ ఇంటికి ఇబ్బందులు కలుగుతాయని ప్రశ్నించగా, ఆ వ్యక్తులు తమ కుమారుడు బోడా బాలాజీపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ తోపులాటలో తన భార్య, కోడలి మెడలో ఉన్న బంగారు గొలుసులు కూడా తెగిపోయాయని చెప్పారు. ఈ ఘటనపై పోలీసులను ఆశ్రయించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని, పైగా తమపైనే కేసులు నమోదు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని బోడా భీముడు ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోయిందని తెలిపారు. పోలీసుల వ్యవహారంతో తీవ్ర మనస్తాపానికి గురైన తన కుమారుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. ప్రస్తుతం బాలాజీ కొత్తగూడెం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉందని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఉన్నతాధికారులను వారు కోరుతున్నారు. ఈ ఘటనపై స్పందన కోసం టేకులపల్లి ఎస్ఐను ఫోన్ ద్వారా సంప్రదించగా, సమావేశంలో ఉన్నట్లు సమాచారం అందింది. ఈ ఆరోపణలపై పోలీసుల అధికారిక స్పందన రావాల్సి ఉంది

మేడిగడ్డకు భద్రాచలానికి సంబంధమేంటి..?

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి..!

చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి అసత్య ప్రచారం

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాదావత్తు బాలాజీ

ఏన్కూరు,జూలై 14, ప్రభాత వార్త :



మేడిగడ్డ బ్యారేజీలో పూర్తిస్థాయిలో నీటి నిల్వ చేస్తే భద్రాచలము మునిగిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే సిన వ్యాఖ్యలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు వెల్లడించాలని వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ నాయకులు బాదావత్తు బాలాజీ డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏన్కూరులో విలేఖరులతో బాదావత్తు బాలాజీ మాట్లాడుతూ..రైతు ఆశీర్వాద సభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ బ్యారేజీపై చేసిన వ్యాఖ్య లు పూర్తిగా అవాస్తవాలు అని ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ప్రచారమని ఆయన మండి పడ్డారు.భద్రాచలంలో వరద ముప్పు అంశం ఎప్పటి నుంచో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో ముడిపడి ఉందని..దానికి మేడిగడ్డ బ్యారేజీని అనుసంధానం చేయడం ప్రజల్లో భయాందోళనలు సృష్టించే కుట్రపూరిత ప్రయత్నమని ఆయన విమర్శిం చారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించిన ప్పటికీ..మేడిగడ్డలో నీటి నిల్వ కారణంగా భద్రాచలం మునిగి పోయిందని ఒక్క సంఘటన కూడా చరిత్రలో లేదని ఆయన గుర్తు చేశారు.2022లో దాదాపు 28.7 లక్షల క్యూసెక్కుల భారీ వరద ప్రవాహం మేడిగడ్డ మీదుగా వెళ్లిన ప్పటికీ భద్రాచలం మేడిగడ్డ వల్ల మునిగిపోలేదన్నాని ఆయన అన్నారు.మేడిగడ్డ బ్యారేజీ సామర్థం 16 టీ.ఎంసీ. లు..అన్నారం 10టీ.ఎం.సీలు..సుందిళ్ల 8 టీఎంసీలు..కలిపి మొత్తం 34 టీ.ఎం.సీల నీటి నిల్వ మాత్రమేనని..అ లాంటప్పుడు వందల టీఎంసీల వరద ప్రవాహంతో పోల్చి భద్రాచలం మునిగిపోతుందని చెప్పడం ప్రజల మేధస్సు ను అవమానించడమేనని ఆయన అన్నారు.మేడిగడ్డ పిల్లర్లు దెబ్బతిన్న తర్వాత కూడా 2024లో 23 లక్షల క్యూ సెక్కులు..2025లో 12 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం నమోదైందని..అయినప్పటికీ బ్యారేజీ నిలకడగా ఉం దని ఆయన అన్నారు.అలాంటప్పుడు ప్రజలను భయపెట్టే విధంగా ప్రకటనలు చేయడం ముఖ్యమంత్రికి తగదని ఆయన అన్నారు.రాష్ట్రంలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే.. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను వి నియోగించే చర్యలు చేపట్టకుండా రాజకీయ ఆరోపణలతో కాలక్షేపం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిద ర్శనమని ఆయన విమర్శించారు.మూడు సంవత్సరాలుగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మతులు కూడా పూర్తి చే యలేని ప్రభుత్వం.. ఇప్పుడు కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తూ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన రైతుల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి క ల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీటిని స్థానిక రైతులకు పూర్తి స్థా యిలో అందించకుండా ఇతర ప్రాంతాలకు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని దీనిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కాళేశ్వరం తెలంగాణ రైతాంగానికి జీవనాడిగా నిలిచిన మహత్తర ప్రాజెక్టు అని..దానిపై ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రతి ప్రయత్నాన్ని బీ ఆర్ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని ఆయన స్పష్టం చేశారు.అసత్య ప్రచారం..రాజకీయ కుట్రలతో ప్రజలను ఎంత కాలం మభ్యపెట్టలేరని..తెలంగాణ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని..కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజు ఎంతో దూరంలో లేదని ఆయన హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వ కుట్ర

సుల్తానాబాద్‌లో విజయవంతమైన కళాశాలల బంద్

బకాయిల విడుదలకు డిమాండ్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ ఆరోపించారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం సుల్తానాబాద్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాలల బంద్ విజయవంతమైందని తెలిపారు. పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు బంద్‌కు సహకరించి తరగతులను బహిష్కరించారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో రూ.11 వేల కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు.ఫలితంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేస్తుండగా, మరెందరో తమ విద్యా సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో బకాయిలన్నీ చెల్లించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు.ఈ అంశం న్యాయస్థానం వరకు వెళ్లడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ కళాశాలల నిరక్ష్యా వైఖరి కారణంగా విద్యార్థులతో పాటు విద్యాసంస్థలు, అధ్యాపకులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులేనని, వాటి కోసం ప్రశ్నించే విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం, లాఠీచార్జీలు చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మెరుగు సిద్ధార్థ్, శివ, శ్రీహరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సు నడపాలని ఆర్టీసీ సూపరిండెంట్ కు వినతి

కారేపల్లి జూలై 14 ప్రభాతవార్త:



సింగరేణి మండలం గాదెపాడు బస్సు అదనపు ట్రిప్పు నడపాలని కోరుతూ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు,గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బస్ డిపో మేనేజర్ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు గాదెపాడుకు ఉదయం,సాయంత్రం మాత్రమే వస్తోందని తెలిపారు.అయితే మధ్యాహ్నం ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్నం కూడా ఒక ట్రిప్ వేయాలని సూపరిండెంట్ కు వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించి,డిపో మేనేజర్ శివప్రసాద్ కు వివరించి,త్వరలోనే బస్సు అదనపు ట్రిప్పు వేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రబోడు,మాణిక్యారం,టేకులగూడెం, గుట్ట కింద గుంపు గ్రామాల సర్పంచులు ఈసాల అలివేలు మంగ నాగేశ్వరరావు,భూక్య పద్మావాచ్యా, గుమ్మడి సందీప్,ఉండం రాఘవులు,తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10 తేదీన జరుగు జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఏన్కూరు, జూలై 14, ప్రభాతవార్త :

రైతు సంఘం..కార్మిక సంఘం..సీఐటీయు మూడు సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తేదీన జరుగుతున్నటు వం టి జైలు భరో కార్యక్రమంలో రైతులు..కార్మికులు..వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ..డివిజన్ కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరా వు..రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన ఏనుకూరులో సీఐటీ యు కార్యాలయంలో సీఐటీయు,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ఆధ్వర్యంలో మండల సదస్సును ఇటి కాల లెనిన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు లు మెరుగు సత్యనారాయణ,డివిజన్ కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరావు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొం తు రాంబాబు పాల్గొని మాట్లాడారు.ఈ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అధిక భా రాలు పడుతున్నాయని అన్నారు.ఇటీవల కాలంలో రైతులకు యూరియా దొరకటం లేదని దానివలన రైతులు అ నేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పోరాడి సాధించుకు న్న కార్మిక చట్టాలను మూడు లేబర్ కోడులుగా కుదించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా వేత నాలు అడిగే హక్కు కూడా లేకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని అన్నారు.వ్యవసా య కార్మికులు ఆనాడు యూపీఏ ప్రభుత్వంలో తెచ్చుకున్న చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని రూపుమాపి వీబీ.జీ రా మ్ జీ అని కొత్త పేర్లు ముందుకు తెచ్చి ఈ చట్టాన్ని లేకుండా చేయాలని ఈ ప్రభుత్వ యోచిస్తుందని ఇది సరైన పద్ధ తి కాదని అన్నారు.రైతులు ఇటీవల తెచ్చినటువంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాడి అనేక మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ ఏర్పుల రా ములు,రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు నాగేశ్వరావు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ము త్యాల వెంకటేశ్వర్లు,నేలపట్ల వెంకటేశ్వర్లు,నండూరి శ్రీనివాసరావు,భూక్య లక్ష్ మణ్,తంబళ్ల జయరాజు,వేపాకు ఇం జం వేణు,తదితరులు పాల్గొన్నారు.



జక్కిడి శివచరణ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త,



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యురాలిగా నియమితులైన బీసీ బిడ్డ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉప సర్పంచ్ ల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. బీసీ మహిళను అవ మానించేలా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని, వెంటనే ఈశ్వరమ్మ యాదవ్ కి, యాదవ జాతికి, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ " చేశారు. లేనిపక్షంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, అవసరమైతే జక్కిడి శివచరణ్ రెడ్డి నివాసాన్ని ముట్టడించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలనైనా సహించబోమని, బీసీ సమాజం ఐక్యంగా తగిన సమాధానం ఇస్తుందని ఉప సర్పంచ్ ల ఫోరం జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ తెలిపారు.

టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన గరుడ ప్రీమియర్ లీగ్ గ్రాండ్ ఫైనల్ లో పోటీపడిన డిఎల్ స్టూడియోస్ టీం,ఖుషి లెవెన్ టీం ఫ్రైజ్ మనీ రూ70 వేలు విన్నర్స్ కి రూ 30 వేలు రన్నర్స్ కి ఫ్రైజ్ మనీ అందజేశారు. రెండు జట్లలో డిఎల్ స్టూడియోస్ విజేతగా నిలిచింది.ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గరుడ ప్రీమియర్ లీగ్ ఆర్గనైజర్లు ఆకుల రవితేజ, దగ్గుల మణికాంత్, పోరండ్ల శివ,శీలం సాయి ,మోక్షిత్ ,వంశీ పటేల్ ,వద్ది వినాయ ,బిసాడి వంశీ, రాకేష్ అలాగే జమ్మికుంట పట్టణ ప్రేక్షకులు అందరూ ఎంతగానో సహకరించి ఈ టోర్నమెంట్ ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి...



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట పట్టణంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారసంతతో పాటు ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లోని దుకాణాలను మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్ వ్యాపారులకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగించవద్దని సూచించారు. వారం రోజుల గడువు అనంతరం కూడా ప్లాస్టిక్ వినియోగం కొనసాగిస్తే సంబంధిత దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రధాన రహదారిలోని వ్యాపార, వాణిజ్య సంస్థలన్నింటికీ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, జవాన్ కిరణ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐ రామకృష్ణ గౌడ్‌కు సిపి చేతుల మీదుగా రివార్డ్,ప్రశంసా పత్రం

జమ్మికుంట ప్రభాత వార్త;



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జమ్మికుంట పట్టణ సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ కరీంనగర్ సీపీ మహమ్మద్ గౌస్ ఆలం చేతుల మీదుగా రివార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రం లోనీ పోలీస్ కమిషనరేట్ కార్యాల్నయలో సోమవారం రాత్రి జరిగిన అర్ధ వార్షిక సమీక్ష సమావేశంలో హుజురాబాద్ డివిజన్లో జమ్మికుంట పట్టణ సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసా ప్నత్ర తో పాటు రివార్డు అందజేశారు.

చెల్పూర్‌లో ముమ్మరంగా ఓటర్ల నమోదు

-- సర్ ఫారాల స్వీకరణలో పాల్గొన్న సర్పంచ్ కస్తూరి



జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త: హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆధ్వర్యంలో సర్ ఫారాల స్వీకరణ కార్యక్రమం ఎంతో పారదర్శకంగా కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఓటర్లు తమ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపాలని సూచిస్తూ, ఆన్‌లైన్ నమోదులో బూత్ స్థాయి అధికారులు అత్యంత శ్రద్ధతో వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చాలని ఆదేశించారు. అలాగే ఫారాలు అందని వారికి తహశీల్దార్ కార్యాలయం నుంచి వెంటనే తెప్పించి పంపిణీ చేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి రాజుకు సూచించిన సర్పంచ్, గ్రామంలో వంద శాతం ఓటర్ల నమోదు లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 14: ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ , డిజిటలైజేషన్ ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి మంగళవారం ఏటూరు నాగారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డేటా నమోదు సమయంలో వివరాలను పరిశీలించి ఎలాంటి తప్పులు దొరలకుండా నమోదు చేయాలని బి ఎల్ఓ లు ,ప్రజా ప్రతినిధుల, ప్రజల సహకారంతో సమిష్టి కృషితో నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఏపీఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణతో పాటు వాటి డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి, నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎలక్షన్ డి టీ నితీష్, డిటి రాహుల్ వర్మ, బి ఎల్ వో లు సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

170, పిసా చట్టాలు అమలు చేయండి

సీఎంను కోరిన ఈశం నర్సింహారావు

ఆదివాసి భూముల కబ్జా ఆపాలి,

ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలి

: తుడుం దెబ్బ డిమాండ్



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త ఆదివాసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిశారు.తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహా రావు నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసింది. ఈ సంద ర్భంగా ఈసం నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆది వాసులకు దక్కాల్సిన రిజర్వేషన్లు దోపిడీకి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలు, హక్కులు నిర్వీర్యమవుతున్నాయని, వాటిని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో వైద్య సదుపాయాలు లేకపోవడంతో ప్రతి ఏటా 40 నుండి 50 మంది గర్భిణీ ఆదివాసి మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. తక్షణమే అక్కడ వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో భూకబ్జాలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. 1/70 చట్టం, పిసా చట్టంఅమలు కావడం లేదని చెప్పారు. రెవెన్యూ అధికారులు గిరిజనేతరులకు ఆదివాసుల భూములు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఆదివాసి రైతులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, జీవో. నం3 పరిధిలో కొత్త చట్టం తేవాలని, ఆదివాసి ప్రాంతాల రక్షణ కోసం ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆదివాసి సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి

వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వీరేందర్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 14: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వీరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఐ ఈ ఓ వీరేందర్ హాజరై కళాశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మొక్కలు జీవవైవిధ్య సంరక్షణ పెంపొందించడంలో, నేల కోత నివారణను అడ్డుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లా డుతూ మానవ మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని ఆయన సూచించారు. పండ్ల మొక్కలు నాటడం ద్వారా ఆహార లభ్యత పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి రవిచంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

ములుగు అభివృద్ధి ప్లైలాన్ పనుల పరిశీలన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త, జూలై14:

జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబించే ప్లైలాన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు మంగళవారం ములుగు గట్టమ్మ వద్ద పరిశీలించారు.పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్లైలాన్ ప్రారంభం జరిగే అవకాశం ఉన్నందున పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న ల్యాండ్‌స్కేపింగ్ పనులను పరిశీలించి, పచ్చదనం పెంపు, లాన్ అభివృద్ధి, అలంకరణ మొక్కల ఏర్పాటు, నడక మార్గాల నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.